VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI MEMBER QEAC No. E334


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 31, పేజీలు - 08

బుధవారం, మే 29, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

# మంగయ్య మార్టిగేజ్



## రెవెన్యూ భూ బకాసురుడు-2

- హద్దులు 'ఏ' మార్చి
- రంగంలోకి బ్యాంక్ అధికారులు
- స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు కీలక ఆధారాలు
- వెలుగులోకి మరో లీల



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** తనది కాని ఓ భూమిలో అరాచకం చేయించిన రెవెన్యూ భూ బకాసురుడి కేసులో మరో కొత్త విషయం వెలుగు చూసింది. ఖమ్మం జిల్లా, అర్బన్ మండలం, వెలుగుమట్ల రెవెన్యూ పంచాయితీ, పుట్టకోట గ్రామంలోని సర్వే నెంబర్ '9/అ'లోని రెండు ఎకరాల భూమి కేసు మరో మలుపు తిరిగింది. ఈ భూమి 2008లో అమ్మటానికి ముందే మంగయ్య ఓ బ్యాంక్ లో తనఖా పెట్టి రుణం పొందాడు. అయితే ఇందులోనూ మన రెవెన్యూ భూ బకాసురుడి పనితనం మరోసారి బయటపడింది.

### అసలేం జరిగింది.?

భూక్యా శ్రీరాం, రావులపాటి శ్రీనివాస్ రావు, వడ్లమూడి సైదులు 2008, మార్చి 18న డాక్యుమెంట్ (నెంబర్: 2906/2008) అసలు దుర్గకు బదులు డమ్మీ దుర్గతో రిజిస్టర్ చేయించుకున్న విషయం తెలిసిందే.! అయితే ఈ రిజిస్ట్రేషన్ కు ముందే మంగయ్య టేకులపల్లిలోని ఆంధ్రాబ్యాంక్ రైతు సేవా సహకార సంస్థ(రిజిస్టర్ నెం:776ఎఈ)లో లక్ష రూపాయలకు జులై 21, 2004న సింపుల్ మార్టగేజ్ (డీడ్ రిజిస్టర్ నెంబర్: 5719/2004) చేశాడు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు ఈ భూమిని సర్వే చేసి హద్దుల ప్రకారం ఒకటికి రెండు సార్లు సరి చూసుకొని రుణం విడుదల చేశారు.

### హద్దులు మార్చి.. ఏమార్చి

భూక్యా శ్రీరాం రెవెన్యూశాఖ ఉద్యోగి. సహజంగా సామాన్యులకన్నా, ఇతరులకన్నా భూ రికార్డుల విషయంలో రెవెన్యూశాఖ ఉద్యోగులకు ఉండే పరిజ్ఞానం ఎక్కువగా ఉండటం సహజం. మరి మన శ్రీరాం మాత్రం తనఖాలో ఉన్న సరిహద్దులను మార్చి తాను కన్నేసిన భూమి సరిహద్దులు వేసి తనదైన పంథాలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం గమనార్హం. ఒకసారి తనఖా పెట్టిన సరిహద్దులను పరిశీలిద్దాం.

**తూర్పు: పోతం రామయ్య,**
**పడమర: ఇ.జమలయ్య,**
**ఉత్తరం: ఉప్పెల నాగిరెడ్డి,**
**దక్షిణం: చెరువు కట్ట**

**రెవెన్యూ భూ బకాసురుడు తన పేరుతో చేయించుకున్న డాక్యుమెంట్ లోని సరిహద్దులు ఇలా.:**

**తూర్పు: 10 అడుగుల డొంక ఆవల పోతం రామయ్యగారి వ్యవసాయ భూమి,**
**పడమర: ఎన్.ఎస్.పి.కాలువ బౌండరీ**
**ఉత్తరం: విక్రయించిన వారి కోట కట్ట భూమి,**
**దక్షిణం: రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు, కారుమంచి సైదులు గార్ల వ్యవసాయ భూమి.**
**అంటే ఆయన రెవెన్యూశాఖ ఉద్యోగి కావడంతో తన ఇష్టారాజ్యంగా హద్దులు మార్చి ఏ భూమినైనా సరదాగా కుమ్మేయగలడు.**

### రంగంలోకి బ్యాంక్ అధికారులు

ఆంధ్రాబ్యాంక్ ప్రస్తుతం యూనియన్ బ్యాంక్ గా రూపాంతరం చెందింది. దీంతో బ్యాంక్ నిబంధనలు సైతం కఠినంగా ఉన్నాయి. దీనికి తోడు యూనియన్ బ్యాంక్ కేంద్ర శాఖకు ఓ ఫిర్యాదు అందింది. దీనికి తోడు బ్యాంక్ వ్యవహారం కావడంతో ఢిల్లీ, హైదరాబాద్ లోని సిబిఐకి కూడా ఆధారాలతో కూడిన ఫిర్యాదు అందింది. దీంతో సంబంధిత అధికారులు రంగంలోకి దిగారు.

### స్పెషల్ బ్రాంచ్ స్పెషల్ ఎలర్ట్

ఖమ్మం జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు 'అసలు దుర్గ' కోసం ఒకవైపు, 'డమ్మీ దుర్గ' కోసం మరోవైపు కూపీ లాగుతున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఖమ్మం అర్బన్ పోలీసుల సహకారం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వారు కూడా బాగానే 'ఉప్పు-కారం' అందించినట్లు తెలుస్తోంది.



ప్రజాప్రశ్న

అసలు దుర్గ ఎక్కడ..?

### కొసమెరుపు

సర్వే చేయించుకోమని విచారణ అధికారులు సూచిస్తే... సర్వే నెంబర్ మారితే నెంబర్ మార్చుకుంటానని ఈ 'సార్ గారు' చెప్పటం విడ్డూరం. (ఆడియో రికార్డ్ భద్రం)

**రెండు రోజుల విశ్రాంతి తర్వాత రెవెన్యూ భూ బకాసురుడి మరో ఊహకందని కథనం.**

---

# భారత్‌ను 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చుతాం

## - ఎన్డీఏ 3.0తో రోడ్ మ్యాప్ రెడీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు 2024 చివరిదైన 7 దశ పోలింగ్ కు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రముఖ ఛానల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలు షేర్ చేసుకున్నారు. భారత్‌ను ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చుతామని ధీమా వ్యక్తం

6లో

# పిచ్చోడి చేతిలో రాయిలాగా తెలంగాణలో పరిపాలన

## - రాజముద్ర మార్పుపై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అధికారిక చిహ్నాన్ని మార్చాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.రాజకీయ ఆనవాళ్లను

6లో

# కోడ్ ముగియగానే రేషన్ కార్డులు

## - పొంగులేటి ఆసక్తికర పోస్టు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రేషన్కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికల కోడ్ముగిసిన వెంటనే ఎప్పటి నుంచో ఆగిపోయి ఉన్న రేషన్కార్డులు పంపిణీ చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయడం జరుగుతుందని

6లో

---

# హైదరాబాద్ శివారులో పిల్లల విక్రయ ముఠా గుట్టురట్టు

## - 50 మంది చిన్నారుల్ని అమ్మేసిన గ్యాంగ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ దేశ వ్యాప్తంగా పసి పిల్లల అమ్మకాలు మాత్రం ఆగడం లేదు. సంతానం లేని తల్లిదండ్రులు లక్షలకు లక్షలు కుమ్మరించి కొంటున్నారు. అభంశుభం ఎరుగని చిన్నారులకు వెల కడుతున్నారు. ముక్కుపచ్చలారని పిల్లలను అంగట్లో సరుకులాగా కొంటున్నారు. కొందరు తల్లిదండ్రులు పిల్లలను

6లో

# జగన్ మద్దతు కోసం జాతీయ పార్టీ రాయబారం.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికలు ప్రశాంతగా ముగిశాయి. ఈ నెల 13 ఎన్నికలు జరగ్గా.. వచ్చే నెల 4వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి.నేతల జాతకం ఈవీఎం మిషన్లలో నిక్షిప్తం అయ్యాయి. ఇక జూన్ 4న వెలువడనున్న ఫలితాల కోసం రాష్ట్ర ప్రజలంతా కూడా అతృతుగా ఎదురు చూస్తున్నారు. గెలుపుపై ఇరు పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అయితే మెజార్టీ సర్వేలు, రాజకీయ విశ్లేషకులు మాత్రం తిరిగి వైసీపీనే అధికారంలోకి

6లో

# ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ అడగరా.?

## - కేసీఆర్, కేటీఆర్‌లపై సీఎం రేవంత్ సెటైర్లు



**న్యూఢిల్లీ/హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫోన్ట్యాపింగ్కేసుపై తాజాగా మరోసారి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. అధికార మార్పిడి తర్వాత చోటు చేసుకున్న అధికారుల బదిలీల్లో ఎస్ఐబీ కార్యాలయంలో కొన్ని వస్తువులు మిస్ అయినట్లు గుర్తించారని, ఈ క్రమంలోనే ట్యాపింగ్ వ్యవహారం బయటికి వచ్చిందని సీఎం రేవంత్ తెలిపారు. ట్యాపింగ్ వ్యవహారంపై ఇప్పటి వరకు సమీక్ష జరపలేదన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అక్కడి మీడియాతో మాట్లాడారు. అయితే, అధికారులు వారి పని వారు చేసుకుంటూ పోతున్నారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. పోలీసుల పనిలో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతుందో తనకు తెలుసని చెప్పారు. విచారణ పూర్తయిన తర్వాత తదుపరి చర్యలుంటాయన్నారు. అన్నింటికీ సీబీఐ విచారణ కోరే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు, ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు కోరడం లేదని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి కార్యకలాపాలు తమ ప్రభుత్వం చేయదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తీవ్రవాదులు, జాతి వ్యతిరేక శక్తుల విషయంలో ఫోన్ ట్యాపింగ్ జరగొచ్చని, అందుకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే ఎస్ఐబీ అధికారులు కేంద్ర నిఘా సంస్థలతోనే నేరుగా మాట్లాడతారు తప్ప, తనతో కాదని పేర్కొన్నారు. 1980, 90ల నుంచి సేకరించిన డేటా అంతా ఉందో లేదో? బ్యాకప్ కూడా ఉందో లేదా? దాన్ని కూడా మాయం చేశారో అంతా దర్యాప్తు అధికారులకు తెలుస్తుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విచారణకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని సీఎం రేవంత్ తెలిపారు.

### కీరవాణి సంగీతాన్ని సెలక్ట్ చేసుకుంది అందెశ్రీనే

తెలంగాణ గేయానికి సంబంధించి సంగీతాన్ని కీరవాణికి అప్పగించడంపై వస్తున్న విమర్శలపైనా మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ గేయానికి సంబంధించిన బాధ్యతను అందెశ్రీ అప్పగించామన్నా రు. ఎవర్ని తీసుకుంటారనేది ఆయన ఇష్టమన్నారు. అందెశ్రీనే కీరవాణి సంగీతాన్ని కోరుకున్నారన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నం రూపకల్పన రుద్ర రాజేశంకి ఇచ్చామన్నారు.

6లో

# మూడోసారి బీఆర్ఎస్‌కు అధికారమే లక్ష్యంగా పనిచేశాం

- ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో సంచలనం
- బయటికి కీలక వ్యక్తుల పేర్లు
- భుజంగరావు వాంగ్మూలంలో సంచలనాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, ప్రముఖుల లక్ష్యంగా జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని సంచనాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టైన అధికారులు ఒక్కొక్కరిగా నోరు విప్పుతున్నారు. టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కృష్ణరావు వాంగ్మూలంలో బీఆర్ఎస్ పార్టీ నేతల ఒత్తిడితో ఆ పార్టీ నేతలతో పాటు బీఆర్ఎస్ ను విమర్శించే వారిపై నిఘా పెట్టినట్లు చెప్పారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వారిపై ట్రోలింగ్ తో సహా వ్యాపారుల బెదిరింపులు, ఎన్నికల సమయంలో ప్రత్యర్థులు డబ్బు ఎన్నికల అధికారులకు

6లో

# రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా పట్టించుకోరా.?

## - చంద్రబాబు ఆవేదన, సీఎస్‌కు లేఖ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మానవ అక్రమ రవాణాపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం రాష్ట్రంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణపై దృష్టి సారించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి లేఖ రాశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే

6లో

# ఎక్కడ చూసినా ఎంపీ పార్లమెంట్ ఎలక్షన్ పైనే చర్చ

**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని వివిధ అసెంబ్లీలో జరిగిన లోకసభ ఎలక్షన్లపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు ఎందుకనగా క్రాసోటింగ్ జరిగిందా జరిగితే ఎవరికీ లాభం ఎవరికి నష్టం అని ఎవరికి వారే లెక్కలు వేసుకుంటున్నారు మొన్న జరిగిన ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపు ఖాయం అనుకున్న తరుణంలో ఎలక్షన్ల తర్వాత టిఆర్ఎస్ పార్టీ వాళ్లు బిజెపి పార్టీకి ఓటు వేయాలని చెప్పినారు అని ఎక్కడ చూసినా ప్రజలు ఇదే చర్చించుకుంటున్నారు ఎలక్షన్లు గడిచి వారం రోజులైనప్పటికీ దీనిపై చర్చ జరగడం పెద్ద చర్చకు దారి తీస్తున్నది ఈ పెద్ద పెల్లి పార్లమెంట్ పరిధిలో ఇంకెన్ని చర్చలు



జరుగుతాయో వేచి చూడాల్సిన పరిస్థితి మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులైన కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ వాళ్లకు వాల్లె కార్యకర్తలు చెప్పిన మాటలు మూడు ప్రధాన పార్టీల నాయకులకు



దడ పుట్టిస్తున్నాయి పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో సింగరేణి కోల్బెల్టు ప్రాంతంలోని ఓట్లు కీలకంగా మారనున్నాయి ఈ ఓట్లు ఎవరికి కలిసి వస్తాయోనని ఎవరికి వారే లెక్కలు



వేసుకుంటున్నారు మరి పెద్ద పెల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలు ఏ పార్టీకి అనూహ్యంగా పట్టం కడతారో వేచి చూడాలి.

# కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన తుంగూర్ క్రీడాకారిణి గొల్లపెల్లి శృతి



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26 వ తేదీ ఆదివారం రోజున ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ లు మరియు సర్టిఫికెట్ ల ప్రధానోత్సవ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి శృతి పాల్గొని కటా, కుమితే ( ఫైట్ ) అంశాల్లో విశేష ప్రతిభ కనబర్చి కరాటే లో ప్రతిష్టాత్మకమైన బ్లాక్ బెల్ట్ సాధించి కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ %డ% చీఫ్ ఎగ్జామినర్ వసంత్ కుమార్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ మరియు సర్టిఫికెట్ అందుకుందని కోచ్ %డ% జగిత్యాల జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం బీర్ పూర్ మండలం లోని తుంగూర్ ప్రభుత్వ పాఠశాల కరాటే శిక్షణ ప్రారంభించి ఇప్పటి వరకు వివిధ స్థాయిలో బెల్ట్ సాధించటమే కాకుండా 32 రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో 28 పథకాలు, 16 జాతీయ స్థాయి పోటీల్లో 14 పథకాలు సాధించి అంతర్జాతీయ పోటీల్లో పథకం సాధించటమే ధ్యేయంగా సాధన చేస్తున్నట్లు వివరించారు. బ్లాక్ బెల్ట్ సాధించిన శృతి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా శిక్షణ ఇస్తున్న కోచ్ కి నా శిక్షణ కు సహకరించిన తల్లితండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. బ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారిణి కరీంనగర్ రూరల్ %ూజూ% వెంకట రమణ,కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ యం. లింగయ్య, ఎ. కాంతారావు, టి. నరేష్, ఎ. సంతోష్, ఆర్. రాము తదితరులు అభినందించారు.

# ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం



**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** కంటోన్మెంట్ సాయిబాబా కాలనీ లో ని శ్రీ వీరాంజనేయ శివపంచాయతన దేవస్థానం 22 వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ ల మధ్య జరిగిన ఈ కళ్యాణానికి స్థానికంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాత, ప్రముఖ వ్యాపార వేత్త నాథ్ కుమారుడు సునీల్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణానికి కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ అభ్యర్థి శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, నేతలు బానుక మల్లికార్జున్, బాలరాజ్ యాదవ్, అరుణ్ యాదవ్, మాలాద్రి, నందకిషోర్, వెంకటేష్, విఘ్నేష్, సాయిబాబా యాదవ్, కృష్ణ, శేఖర్, నాగభూషణం, గోవర్ధన్, గోపాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక మాతా అభిషేకం



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని గౌడ సంఘం సభ్యులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు.

మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 22 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘంచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో , రామకృష్ణగౌడ్ ,రామాగౌడ్, పాపగౌడ్, కిరణ్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, ,సుధాకర్ గౌడ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి

**- నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని 100 ఫీట్ రోడ్ లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పూలమాలవేసి ఘనంగా నివాళు ర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు,సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మాహానుభావుడని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో, విశ్వవిఖ్యాత నట సార్వాభౌమునిగా యావత్ ప్రపంచానికి ఆయన ఒక కళాప్రవినుడిగా, కుల, మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన సాక్షాత్ భగవత్ స్వరూపుడుని కీర్తించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, శ్రేయాబిలాషులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమిషన్ నిబంధనల మేరకు లెక్కింపు.

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** లోకసభ ఎన్నికల లెక్కింపు సజావుగా, జాతీయ ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు లెక్కించాలనీ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ లకు శిక్షణ శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికలను ఎన్నికల నిబంధనల మేరకు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ కు కేటాయించబడిన సిబ్బంది సమయానికి హాజరుకావాలని అన్నారు. ఎలాంటి తప్పులకు తావివ్వకుండా సమయ స్ఫూర్తి తో విధులు నిర్వహించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు కు కేతాయించబడిన సిబ్బంది చివరి వరకు వారు ఎలాంటి లెక్కింపు చేపట్టాలో చివరి ర్యాండమైజేశన్ తరువాత తెలుస్తుందని తెలిపారు. కౌంటింగ్ కు కేటాయించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వి.వి. ప్యాట్ ల లెక్కింపులు కేటాయించవచ్చని తెలిపారు. లెక్కింపు సమయంలో జాగ్రత్తగా ఎలాంటి తప్పులు లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలను ఉదయం నుండి మాస్టర్ శిక్షకులు పడాల తిరుపతి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. రాంబాబు, జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓ లు పి.మధుసూదన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జూన్ 3న రాయికల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**రాయికల్ ( ప్రశ్న న్యూస్ )** రాయికల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జూన్ 3 న నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మంగళవారం తెలిపారు. త్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ లావుడియా సంధ్యారాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించబడుతుందన్నారు సకాలంలో హాజరై సమావేశం విజయవంతం చేయాలని కోరారు

# చెక్‌పోస్టులో సీక్రెట్ ఆపరేషన్

**- లారీ డ్రైవర్లుగా మారిన ఏసీబీ అధికారులు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అది తెలంగాణ, ఏపీ సరిహద్దుల్లో ఉండే చెక్‌పోస్ట్. నిత్యం వాహనాల రాకపోకలతో బిజీబిజీగా ఉంటుంది. లారీలు, కార్లు ఇలా ఒక్కటేమిటీ క్షణం తీరికలేకుండా వాహనాలు అటూ ఇటూ తిరుగుతూ ఉంటాయి. మంగళవారం కూడా అదే పరిస్థితి. ఇక చెక్ పోస్ట్ వద్ద ఉన్న ఆర్టీఏ అధికారులు ఎప్పటిలాగే తమ పనుల్లో తాము చాలా బిజీగా ఉన్నారు. అలాంటి సమయంలో చెక్ పోస్ట్ వద్దకు కొంతమంది భుజాన రుమాళ్లు వేసుకుని వచ్చారు. మిగతా డ్రైవర్లతో పాటుగా అక్కడ క్యూలైన్లలో నిలబడ్డారు. అయితే అక్కడున్న అధికారులు ఇవేమీ పట్టించుకోలేదు. తమకు అలవాటైన రీతిలో తమ పని తాము చేసుకుంటూ వెళ్లిపోయారు. ఆ తర్వాత వచ్చినవారు ఎవరో తెలిసి విస్తుపోయారు. శాఖలు, డిపార్టమెంట్లతో సంబంధం లేకుండా అన్ని ప్రభుత్వ విభాగాల్లో తిష్టవేసిన మహమ్మారి లంచం. అందరినీ అని చెప్పలేం కానీ ప్రభుత్వ అధికారులు లంచం లేకుండా పనిచేయరనే అభిప్రాయం ప్రజల్లో ఉండిపోయింది. అయితే ఈ మధ్యకాలంలో మార్పు వస్తోంది. తెలంగాణ అవినీతి నిరోధకశాఖ నిత్యం తనిఖీలు జరుపుతూ లంచం తీసుకునే ఉద్యోగుల భరతం పడుతోంది. తాజాగా రవాణా శాఖపై కన్నేసిన ఏసీబీ తెలంగాణలోని పలు ఆర్టీవో కార్యాలయాల్లో సోదాలు జరిపింది. ఈ క్రమంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని ఏపీ-తెలంగాణ బోర్డర్‌లో ఉన్న చెక్‌పోస్టులో ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు. ఇందుకోసం వారు ఏకంగా సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించారు.ఖ్మం వీబీ డీఎస్పీ రమేష్ నేతృత్వంలో ఏసీబీ అధికారులు లారీ డ్రైవర్ల వేషాలు వేసుకుని అశ్వారావుపేట చెక్ పోస్టుకు వెళ్లారు. వచ్చింది లారీ డ్రైవర్లే అనుకుని చెక్‌పోస్టు సిబ్బంది వారిని పట్టించుకోకుండా తమ పనుల్లో తాము పడిపోయారు. అయితే అక్కడి తతంగాన్ని ప్రత్యక్షంగా చూసిన ఏసీబీ సిబ్బంది టైర్ల ప్రకారం వాహనాలకు రేట్లు ఫిక్స్ చేస్తూ వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ప్రైవేట్ సిబ్బందిని నియమించుకుని మరీ వసూళ్లకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఘటనా స్థలం నుంచి రూ. 35వేల లంచం సొమ్ము స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు చెక్ పోస్ట్ గురించి గతంలో అనేకసార్లు ఫిర్యాదులు వచ్చాయని.. అందుకే ఈ ఆపరేషన్ చేసినట్లు ఖమ్మం ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. లారీ డ్రైవర్ల నుంచి ఆర్టీఏ సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదు వచ్చినట్లు చెప్పారు. దీంతోనే తాము ఆకస్మిక తనిఖీలు చేపట్టామని తెలిపారు. లారీ డ్రైవర్ల నుంచి టైర్ల ప్రకారం వసూలు చేస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. రికార్డుల్లో చూపని అనధికార నగదు 35 వేలు సీజ్ చేశామని చెక్‌పోస్టులో ఎంవీఐగా విధులు నిర్వహిస్తున్న జనార్దన్ రెడ్డితో పాటు మరో ఏడుగురు ప్రైవేట్ వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఆన్మాండు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ పరిధిలోని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్నఆన్మా %శీ%డ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మంథని డిఈ ఈశ్వర ప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు కార్మికుల తరపున జిల్లా అధ్యక్షులు వాగ్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసయ్య మాట్లాడుతూ ఇప్పటికైనాఈ ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు కోరినారు. సిఐటియు, టిఎస్ యు, ఈ ఈ యు రాష్ట్ర కమిటీ మేరకు ఈ వినతి పత్రం అందించినట్లు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి తో పాటు కార్మికులందరూ పాల్గొన్నారు

# సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**బూడిద గణేష్ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథనిలో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ దేశంలో కార్మిక ఉద్యమాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిన సిఐటియు 1970లో మే 30న ఆవిర్భవించిందని అన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈనెల 30న మంథనిలో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్ కు రాష్ట్ర నాయకులు హాజరవుతారని అన్నారు. ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.రవి, సమ్మయ్య, శంకర్, మంథని సమ్మయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌జీటీ ఆర్డర్‌ను ఎందుకు అమలు చేస్తలేదో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలే

- ఎన్నికల్లో ఇసుకను రాజకీయంగా వాడుకున్నరు
- ఐదేండ్లలో ఒక్కసారి ఇసుక రవాణాను అడ్డుకోవాలని చూడలే
- కమీషన్‌లకు ఆశపడే ఇసుక దందాను ప్రోత్సహిస్తున్నారు
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్





**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గ పరిధిలోని గోదావరి, మానేరు ప్రాంతాల్లో ఇసుక క్వారీలను నిలిపివేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబునల్ ఇచ్చిన ఆదేశాలను మంథని ఎమ్మెల్యే ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానేరులో చెక్‌డ్యాంలు నిర్మిస్తున్న ప్రాంతంలో పేరుకుపోయిన ఇసుకను తీసి రీసెల్టేషన్ చేయాలనే ప్రభుత్వ నిబందనలు పాటించకపోవడంతో కొంత మంది నాయకులు ఎన్‌జీటీని ఆశ్రయించారని తెలిపారు. ఈ క్రమంలో నేషనల్ గ్రీన్ ట్రిబునల్ ఇసుక క్వారీలను, రవాణాను ఆపేయాలని ఆదేశాలు జారీ చేసిందని వివరించారు. ఎన్నికల సమయంలో మన తాత ముత్తాతల ఆస్తి అయిన ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నారని మాట్లాడిన మంథని ఎమ్మెల్యే ఈనాడు ఇసుక గురించి ఎందుకు నోరు మెదపకపోవడానికి కారణం ప్రజలకు వివరించాలన్నారు. తాతముత్తాతల ఆస్తి దోపిడికి గురవుతుందని మాట్లాడారే తప్ప ఐదేండ్లు ఎమ్మెల్యేగా ఉండి ఎన్నడైనా ఇసుకను ఆపాలని ఎక్కడైనా దరఖాస్తు చేశారా అని ఆయన ప్రశ్నించారు. ఐదు మాసాలుగా మంథని నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇసుక డంపులే దర్శనమిస్తున్నాయని, అనేక చోట్ల పోలీసులు డంప్‌లను పోలీసులు పట్టుకున్నారని ఆయన తెలిపారు. ఇసుక తరలింపును అడ్డుకోకుండా కమీషన్‌లకు ఆశపడ్డారని, ఐదు మాసాల వ్యవధిలో రూ. 25కోట్లు సంపాదించారని ఆయన ఆరోపించారు. మట్టి, ఇసుక, రేషన్ బియ్యం దందాలకు మంథని కేంద్ర బిందువుగా మారిందని, ఇవ్వన్నీ డబుల్ ఎస్ టాక్స్‌తో నడుస్తున్నారని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల్లో వంద కోట్లు ఖర్చు చేశామని, మంథనిలో తమ్ముడు అన్ని చూసుకుంటాడని, ఆయన కనుసన్నల్లోనే అన్ని నడుస్తాయని ఎమ్మెల్యే చెబుతున్నాడని ఆయన విమర్శించారు. మంథని నియోజకవర్గంలో జరుగుతున్న మాఫియాలను ప్రజలు గమనించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# కొండగట్టు అంజన్న జయంతి ఉత్సవాల ఘనంగా నిర్వహణ

## అదనపు కలెక్టర్ లోకల బాడీస్ టి. ఎస్. దివాకర




**జగిత్యాల(ప్రశ్న న్యూస్)**ఈ నెల 30 నుండి జూన్ 1 వ తేదీ వరకు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ టి. ఎస్. దివారక అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 నుండి జయంతి కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో 29 వ తేదీలోగా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 30 వ తేదీన భద్రాచలం నుండి పట్టువస్త్రాలను తెప్పించడం జరుగుతుందని, వాటిని శోభయాత్ర ద్వారా కళాకారులచే కార్యక్రమాల ద్వారా స్వామి వారికి అలంకరించడం జరుగుతుందని తెలిపారు. దేవాలయాల పరిసరలాలో కలర్స్ వేయించడం జరిగిందని, అలాగే 3 రోజుల పాటు లైటింగ్, హెూర్డింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 31 వ తేదీ రాత్రి నుండి జూన్ 1 వ తేదీ ఉదయం వరకు సుమారు లక్షన్నర మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, 30 వేల మంది మాల విరమణ చేస్తారని తెలిపారు. ఈ 3 రోజుల పాటు 14 కౌంటర్లను ఏర్పాటు చేసి సుమారు 4 లక్షల ప్రసాదలను అందుబాటులో జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో 64 సి. సి. కెమెరాలు ఉండగా అదనంగా 50 సి. సి. కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 6 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. అలాగే 3 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని, రోజుకు 30 ప్రోగ్రాంలు లు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటాయని తెలిపారు. ఇందుకోసం ఒక వేదికను ఏర్పాటు చేసి 100 మంది కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు కొండపైకి వెళ్లేందుకు ఆర్. టి. సి. బస్సులను 4 కి పెంచాలని, 7 పార్కింగ్ స్థలాల్లో కచ్చితంగా ట్రిప్స్ వేయాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఆదేశించారు. కోనేరు వద్ద భక్తులు అధిక సంఖ్యలో స్నానం ఆచరించే వీలు ఉన్నందున ఎప్పటికప్పుడు నీటిని శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారులను, భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ అధికారులను, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు.ఉదయం ఎండ, సాయంత్రం వాన ఉండడం వల్ల ఎక్కడైనా నీరు నిండి రహదారిలో వెళ్ళుటకు భక్తులకు ఇబ్బంది కలుగ కుండా చూడాలని అన్నారు. కేశఖండనకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా కళ్యాణ కట్ట వద్ద 1500 నుండి 2000 మంది నాయీబ్రాహ్మణులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పబ్లిక్ టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జయంతి ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, జెడ్పీ సి. ఇ. ఓ. రఘువరన్, డి. ఎస్పీ., రఘు చందన్, కొండగట్టు ఆలయ ఈ. ఓ. చంద్ర శేఖర్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంత రావు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల కమిషనర్లు, ఎంపీడీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరిత గతిన ధన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు తుది దశలో ఉన్నాయని వారం రోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు. ఈరోజు మెదక్ మండలంలోని ప్యాక్స్ మాచవరం పరిధిలోని చిట్యాల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ సీజన్లో చిట్యాల కొనుగోలు కేంద్రంలో 116 రైతుల నుండి 4735.60 క్వింటళ్ళ ధాన్యం కొనుగోలు చేయటం జరిగినదని ఈ కొనుగోలు కేంద్రం నందు మిగిలి ఉన్న ధాన్యాన్ని మూడు రోజుల్లో కొనుగోలు పూర్తి చేసి మరియు మిల్లులకు తరలింపు పూర్తి చేయాలని నిర్వహకులను ఆదేశించారు. గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 1,78,374.760 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయటం జరిగింది మరియు 410 కొనుగోలు కేంద్రాలలో పదమూడు (13) కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం కొనుగోలు పూర్తి చేసారు. కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,53,336.240 మెట్రిక్ టన్నుల వరిధాన్యం 59091 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ.436.51 కోట్లు చెల్లించడం జరిగింది మరియు 235 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను యువకుల మోసం చేసిన ద్రోహి కెసిఆర్

## బిసి సెల్ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన కంగ్రెస్ పార్టీ నాయకులు.నిన్న బీఆర్ఎస్ మాజీ గ్రందాలయాల చెర్మెన్ చంద్ర గౌడ్ మట్లడుతురు 420 ద్రోహి హనీ ముఖ్యమంత్రిని అనే స్థాయి మీకు ఎక్కడిది యువకులు రైతులు నమ్మి ముఖ్యమంత్రి అయినారు అంటారా అవును నిజం అదే యువకులు రైతులు నమ్మి కేసీఆర్ ని గెలిపిస్తూ వారికి ఏం చేశారు. గత తొమ్మిది సంవత్సరాల పాలనలో యువకురు రైతులు నష్టపోయమని గ్రహించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా గెలిపించారు అన్నారు. రైతుల యువకుల పట్ల నిజమైన ద్రోయి కేసీఆర్ అన్నారు. సునీత రెడ్డి నాలుగు సార్లు గెలిచింది అన్నారు కదా మూడుసార్లు ఓడిపోయిన విషయం గుర్తుంచుకోండి. 2014 సంవత్సరంలో సునీత రెడ్డి చంద్రారెడ్డిని ఏ స్థాయికి తెచ్చిందో మీరు మర్చిపోయిన ప్రజలు గుర్తుంచుకున్నారు. మున్సిపల్ చైర్మన్ మిమ్మల్ని జైలుకు పంపించిన విషయం మర్చిపోయారా.. కాంగ్రెస్ పార్టీ విమర్శించే స్థాయి మీకు లేదని హెచ్చరించారు. సునీత రెడ్డి కి రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ..కన్నా తల్లి లాంటి పార్టీని వదిలేసిది. నర్సాపూర్ ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు అన్నారు. నిరంతరం పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఇక్కడ అన్యాయం జరుగుతే అక్కడ ప్రశ్నించే గొంతుకై నిలబడ్డ నాయకుడు ఆంజనేయులు గౌడ్ . రైతు ఉద్యమాలు భూ ఉద్యమాలు త్రిబుల్ ఆర్ రైతుల కొరకు కాలేశ్వరంలో నష్టపోయిన రైతుల పట్ల అండగా నిలిచి, కొనుగోలు కేంద్రాల వద్ద రైతన్నకు అండగా ఉంటూ కొనుగోలు కేంద్రాలు జరుగుతున్న అన్యాయని, జాప్యాన్ని నిలదీస్తూ అనేక ధర్నాలు రాస్తారోకాలు చేసిన నాయకుని విమర్శించే స్థాయి టిఆర్ఎస్ నాయకులకు లేదు.కాంగ్రెస్ పార్టీని నట్టేట్ల ముంచి వెళ్లినప్పుడు కార్యకర్తలకు అండగా పార్టీ జెండా మోసిన వ్యక్తి ఆంజనేయులు గౌడ్ వారికి తోడుగా ఆవుల రాజి రెడ్డి పార్టీలకు చేరిన తర్వాత పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీని నాయకులను కార్యకర్తలను కాపాడుకుంటూ పేద ప్రజల జరిగే అన్యాయాన్ని ఎదిరిస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించే నాయకులు. గతంలో సునీత రెడ్డి గెలిచినప్పుడు 80 వేల మెజార్టీ ఎప్పుడు రాలేదు. ఓడిపోయిన మన అభ్యర్థికి 80,000 ఓట్లు వచ్చినాయి. టిఆర్ఎస్ వాళ్లు కళ్ళు,సారా, డబ్బులు, పంచితే గాని టిఆర్ఎస్ వాళ్ళకి గెలుపు సాధ్యం కాలేదు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలో నాలుగు గ్యారంటీలు ఇప్పటికే అమలు చేయడం జరిగిందని మరో రెండు గ్యారెంటీలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వన్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ మండల మహిళ అధ్యక్షులు వినోద, లలిత నర్సింగ్, రుస్తుంపేట్ ఎంపీటీసీ అశోక్, నర్సాపూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల ఒబిసిసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, యాద గౌడ్,దేవిసింగ్, మోహన్ దాస్,మల్లేష్ యదవ్ యుత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహెూత్సవలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, మాలవిరమణ, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# అక్రమ ట్రాక్ సీట్ల ద్వారా రైతుల ధాన్యము రవాణా





**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని ట్రాక్ సీట్ లో ఎక్కడ లోడ్ అయింది ఏ రైస్ మిల్లు దగ్గర దిగుమతి కావాలి అని పూర్తి వివరాలతో నిండిన ట్రాక్ సీట్ ద్వారా ధాన్యం రవాణా కావలసి ఉండగా ఎలాంటి దిగుమతికిసంబంధించిన వివరాలు లేకుండా ట్రాక్ సీట్ ద్వారా ధాన్యం తరలిస్తూ రైసు మిల్లర్లకు ఇష్టం వచ్చినట్లు అమ్ముకోని రైతులకు శఠగోపం పెడుతున్నారు గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి దందాలు ఎన్ని రోజుల నుంచి సాగుతున్నాయి. దీనికి సంబంధించిన సివిల్ సప్లై అధికారులు, పై అధికారులు ఎలాంటి పర్యవేక్షణ లేకుండా వారికి ఇష్టం వచ్చిన రీతిలో రెచ్చిపోయి అక్రమార్జన చేస్తున్నారు మిల్లుల వద్ద వాహనాలు నిలిపి మిల్లు పేరు లేకుండా ఎవరు ఎక్కువ డబ్బులు ఇస్తారో వారికే అమ్ముకోవడం జరుగుతుంది ఇలాంటి వాహనాలు పరిమితి అనుమతి లేని రైస్ మిల్లుల వద్ద ఉంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు రైతులను కూడా మోసం చేస్తున్నారు

# తనపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదు

**- ఆర్టీకే బ్లాక్ నెం. 2 రోడ్డు కబ్జాలో**
**ఎన్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి**
**- ఎన్ఎంసీ బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి**



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** తనపై నిరాధారమైన ఆరోపణలు చేయడం ఏమాత్రం సరికాదని, కేవలం కక్ష్యపూరితంగానే సొంత పార్టీ నాయకులు తనపై విమర్శలు, అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో గల తన ఇంటి ముందు రోడ్డు సమస్య విషయంలో బ్లాక్ సభ్యులందరి కోసం మాట్లాడానే గానీ తన స్వార్థం కోసం ఏ మాత్రం మాట్లాడలేదని, కేవలం పనిగట్టుకుని స్థానికులైన భిక్షపతి, దశరథ్, వెంకటేష్లు ఓర్వలేకనే అక్కడి వారిని తనపైకి ఉసి గొల్పుతున్నారని సాంబశివారెడ్డి ఆరోపించారు. తన ఇంటి విషయంలో బీఆర్ఎస్ పార్టీకి ఏమాత్రం సంబందం లేదని, కావాలనే వారు తనపై పార్టీ పేరు చెప్పుకుని దౌర్జన్యాలకు నేను పాల్పడుతున్నానని అనడం ఎంత మాత్రం సరికాదని సాంబశివారెడ్డి ఖండించారు. ఈ విషయంలో బీజేపీ నాయకులు కూడా నిజానిజాలు తెలుసుకోకుండా రాయలసీమ రాజకీయాలు చేస్తున్నానంటూ ఆరోపణలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. రాజీవ్ గృహకల్ప కాలనీలోని బ్లాక్ నెంబర్ 2



లోని ఫ్లాట్ నెంబర్1 ఓనర్ అరుణమ్మ, భర్తపేరు లక్ష్మారెడ్డిలు వాస్తు కోసం ముందు రోడ్డు పగులగొట్టారని, కేవలం కొందరు వ్యక్తుల మాటలు నమ్మి తనపై వాగ్వాదానికి దిగుతున్నారని, 18 ఫీట్లు ఉండాల్సిన రోడ్డు ఇప్పుడు 4 ఫీట్లకు కుదించారని సాంబశివారెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా స్థానికులు నిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. బ్లాక్నెంబర్ 2 ముందు గల రోడ్డు కబ్జా విషయంలో నిజాంపేట్ మున్సిపల్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సాంబశివారెడ్డి పత్రికా ముఖంగా డిమాండ్ చేస్తున్నారు.

# నల్గొండ జిల్లా రవాణా శాఖ కార్యాలయం పై ఏసిబీ దాడులు




**నల్గొండ (ప్రశ్న న్యూస్)** నల్గొండ జిల్లా రవాణా శాఖ డి టి ఓ కార్యాలయంపై అవినీతి నీరోధక శాఖ అధికారుల తనిఖీలు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆకస్మికంగా డిటిఓ కార్యాలయం పై దాడి చేసి సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్, ఇన్స్పెక్టర్లు రామారావు, వెంకటేశ్వరరావు, మరో 9 మందిసిబ్బందితో డిటిఓ కార్యాలయంలో ఆకస్మిక దాడి చేశారు. డిటిఓ కార్యాలయంలోకి ప్రవేశించగానే అధికారులు మొదటగా ప్రధాన ద్వారాన్ని మూసి వేయించారు. కార్యాలయం మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని ఆరుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. లైసెన్స్, ఆర్సి, రిజిస్ట్రేషన్ కు సంబంధించిన 60 దస్తావేజులను, 12,500 స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా అదే కార్యాలయంలో పనిచేస్తు న్న కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు లోతుగా విచారణ చేస్తున్నారు.పలు రికార్డులను పరిశీ లించి లోపాలను గుర్తించి నట్లు తెలిసింది.

ఏసీబి అధికారుల తనిఖీల లోఆరుగురు ఏజెం ట్లు,దస్తావేజులు, నగదు లభించడంపై ఏసీబీ అధికారులకు పలు అనుమానాలు తలెత్తింది. దీంతో ఆశాఖ ఉద్యోగుల పనితీరుపై కూడా నివేది కను తయారు చేసేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఆ కార్యాల యంలో పనిచేస్తున్న ఉద్యోగుల తోపాటు అధికారులు, ఏజెంట్ల పాత్రలపై సమగ్ర నివేదిక తయారు చేసి ఉన్నతా ధికారులకు పంపనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఏసీబీ అధికా రులు డిటివో కార్యాల యంలో ఆకస్మిక దాడులు చేయడం వెంటనే నగదు లభించడం కలకలం రేపింది.

అంతేకాకుండా పూర్తిస్థాయి విచారణ చేసి, నివేదిక తయారు చేసి ఉన్నతా ధికారులకు పంపిస్తామని ఏసీబీ అధికారులు చెప్పడంతో డిటిఓ ఉద్యోగులు, అధికారుల్లో అందోళన మొదలైంది.కాగా ఏసీబీ అధికారుల తనిఖీ సమయంలో జిల్లా రవాణా శాఖ అధికారి (డిటిఓ) అందుబాటులో లేదు. మిగతా సిబ్బంది ఉన్నారు.

# ఈతకు వెళ్లి విద్యార్థి గల్లంతు





**జగిత్యాల రూరల్ (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా మం. అంతర్గాం చెరువులో సాయంత్రం ఈతకు వెళ్లిన పల్లె అభిషేక్ అనే డిగ్రీ విద్యార్థి గల్లంతు అయ్యాడు. జగిత్యాలలోని వాణీ నగర్ కు చెందిన పల్లె శ్రీనివాస్ కుమారుడు పల్లె అభిషేక్ డిగ్రీ 2వ సంవత్సరం చదువుతున్నాడు. ఘటన స్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది విద్యార్థి కోసం వెతుకుతున్నారు.

# పదేళ్లలో తెలంగాణ సాధించిన పురోగతి ఎంత.?

## - స్వయం పాలనలో సంతృప్తికర అభివృద్ధి చెందిందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రత్యేక తెలంగాణ అనే స్వప్నం సాకారం అయి పదేళ్లు అయింది. మొదటి విడత ఉద్యమంలో విజయవంతం కాకతపోయినప్పటికీ రెండో దశ ఉద్యమంలో మాత్రం తెలంగాణ ప్రజలు విజయం సాధించారు. స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యంతో పోరాడిన అనేక మంది యువత ప్రాణ త్యాగాలకూ వెనుకడుగు వేయలేదు. సబ్బండ వర్గాలన్నీ ఏకతాటిపైకి వచ్చి స్వయం పాలన తెచ్చుకున్నాయి. జూన్ రెండో తేదీకి స్వయం పాలన ప్రారంభమై పదేళ్లు అవుతుంది. మరి అనుకున్న విధంగా తెలంగాణ అభివృద్ధి చెందిందా.? ప్రజల ఆకాంక్షలు నెరవేరేదిశగా తెలంగాణ సాగుతోందా.?



### పదేళ్లలో స్పష్టమైన మార్పు

రాజకీయ పరిణామాలు ఇతర విషయాలు పక్కన పెడితే ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణకు ఎంతో మార్పు వచ్చింది. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాల కల్పనలో ముందడుగు వేశారు. ప్రజలకు విద్య, వైద్య, ఉపాధి సౌకర్యాలు కల్పించడంలో గణనీయమైన ప్రగతి కనిపిస్తోంది. హైదరాబాద్ నగరం ఊహించనంతగా విస్తరిస్తోంది. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం రికార్డుల స్థాయిలో పెరుగుతోంది. ప్రజలకు అవసరమైన నీరు, విద్య వంటి కనీస అవసరాల విషయంలో ప్రజలు ఊహించని రీతిలో అభివృద్ధి సాధించింది. తెలంగాణకు పెద్ద ఎత్తున వలస వస్తున్నప్రజల కారణంగా పెరుగుతున్న జనాభా వాల్ల వారి అవసరాలు తీర్చడం ప్రభుత్వాలకు ఎప్పటికప్పుడు సవాల్ గా మారుతున్నప్పటికీ వాటిని అందుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

### తెలంగాణకు భాండాగారంగా మారిన హైదరాబాద్

గత పదేళ్లలో హైదరాబాద్ ఎవరూ ఊహించలేని విధంగా ఎదిగింది. పదేళ్ల కిందట ఔటర్ రింగ్ రోడ్ లోపలే హౌసింగ్ ప్రాజెక్టులు ఉండేవి. కానీ ఇప్పుడు ఔటర్ దాడి ఇరవై కిలోమీటర్ల వరకూ నగరం విస్తరిస్తోంది. అందుకే రీజనల్ రింగ్ రోడ్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అది కూడా రూపాంతరం చెందితే నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నగరం చెన్నై, బెంగళూరు వంటి నగరాలను మించి అతి పెద్ద నగరంగా ఆవిర్భవిస్తుంది. రాజకీయ పార్టీలు రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసుకున్నా సొంత రాష్ట్ర రాజధానిపై మాత్రం ఎప్పుడూ చిన్న చూపు చూపడం లేదు. హైదరాబాద్ కు ఏది అవసరమో అ ప్రాజెక్టులు చేపట్టేందుకు కొత్త ప్రభుత్వం కూడా ఆసక్తిగా ఉంది. మసీని సుందరీకరణ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. అలాగే నలు వైపులా మెట్రోల నిర్మాణానికి సన్నాహాలు పూర్తయ్యాయి. గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో నగరంలో ఏ మూలు చూసినా ఫ్లైఓవర్లు అండర్ వేలు నిర్మంచారు. ట్రాఫిక్ సమస్యలను తీర్చడానికి ప్రయత్నించారు. అయితే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడం ఓ సవాల్ గా మానే మారింది. అయితే అన్ని సమస్యలు ఒకే సారి పరిష్కారం కాలేవు ఒకదాని తర్వాత మరొకటి సమస్యలు పుట్టుకొస్తూనే ఉంటాయి. ఇలాంటి కోణంలో ఆలోచించినప్పుడు ఇతర నగరాలతో పోల్చి చూసినప్పుడు గత పదేళ్లలో తెలంగాణ అనూహ్యమైన అభివృద్ధిని సాధించిందని అనుకోవాలి. ప్రత్యేక రాష్ట్రంలో హైదరాబాద్ భాండాగారంగా మార్చుకోవడంలో సక్సెస్ అయ్యారని అనుకోవచ్చు.

### నీరు, విద్యుత్ విషయంలో స్వయం సమృద్ధి

రాష్ట్ర విభజన సమయంలో అందరూ ఎక్కువగా ఆందోళన చెందిన అంశం విద్యుత్. తెలంగాణలో స్థాపిత విద్యుత్ సామర్థ్యం తక్కువ. అందుకే ఏపీ నుంచి ఎక్కువ కరెంట్ తెలంగాణకు వచ్చేలా విబజన చట్టంలో పెట్టారు. అయితే చాలా వేగంగా తెలంగాణ ప్రభుత్వం వేగంగా స్వయం సమృద్ధి సాధించింది. ఎక్కడా ప్రజలకు ఇబ్బంది రాకుండా చూసుకుంది. విద్యుత్ ఉత్పాదక పెంచిందా కొనుగోలు చేసిందా అన్న విషయాలను పక్కనపెడితే ప్రజలకు సమస్యలు రాకుండా చూసుకుంది.

అలాగే ప్రజలకు తాగు, సాగునీరు విషయంలోనూ ఉమ్మడి రాష్ట్రంలోని సమస్యలను అధిగమించగలిగారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా కుళాయి సౌకర్యం కల్పించారు. వాతావరణం అనుకూలించడం కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా సాగునీటి విషయంలోనూ తెలంగాణ పురోగతి సాధించిందని అనుకోవచ్చు.

### సాగునీటి ప్రాజెక్టుల విషయంలో మిశ్రమ ఫలితాలు

తెలంగాణ ఉద్యమంలో కీలక అంశం నీరు. అందుకే తెలంగాణ ఏర్పడగానే కేసీఆర్ రీ ఇంజినీరింగ్ చేశారు. ప్రాజెక్టులు రీ డిజైనింగ్ చేశారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుల స్వరూపాన్ని మార్చి మరింత విశాలమైన ప్రయోజనాలు అందేలా తీర్చిదిద్దారు. కాళేశ్వరం ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేశారు. కానీ పాలమూరు - రరంగారెడ్డి విషయంలో పెద్దగా ముందడుగు వేయలేకపోయారు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్నికలకు వెళ్లే ముందు కుంగిపోవడం సమస్యగా మారింది. ఆ ప్రాజెక్టు పునర్వియోగానికి అనేక ప్రయత్నాలు చేయాల్సి ఉందన్న అంచనాలు వేస్తున్నాయి.
పదేళ్లు తెలంగాణ పయనాన్ని చూస్తే ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే మెరుగైన అభివృద్ధి సాధించామన్న అభిప్రాయానికి రావొచ్చు. ఈ విషయంలో తెలంగాణ సాధన ప్రయోజనాలను సాధించే దిశగా పయనం సాగుతోందని సంతృప్తి చెందవచ్చని ఉద్యమకారులు అంచనా వేస్తున్నారు.

---

## ఉప్పల్ స్టేడియానికి అత్యుత్తమ పిచ్, గ్రౌండ్ అవార్డు..

### - రూ.50 లక్షల నగదు బహుమతి

**హైదరాబాద్ :** ఐపిఎల్-17వ సీజన్ అత్యుత్తమ పిచ్, గ్రౌండ్ అవార్డు ఉప్పల్ స్టేడియాన్ని వరించింది. ఆదివారం చెన్నైలో జరిగిన ఐపిఎల్ ముగింపు వేడుకల్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్మోహన్ రావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ అవార్డుతో పాటు హెచ్‌సిఎకు రూ.50 లక్షల నగదు బహుమతిని కూడా ఐపిఎల్ నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఐపిఎల్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించేందుకు కార్యదర్శి దేవ్‌రాజ్‌తో పాటు ఇతర అపెక్స్ కౌన్సిల్ సభ్యులు, హెచ్‌సిఎ సిబ్బంది అహర్నిశలు శ్రమించారని, ముఖ్యంగా చీఫ్ క్యురేటర్ చంద్రశేఖర్, ఇతర గ్రౌండ్‌మన్ సిబ్బంది అద్భుతంగా పనిచేశారు' అని కితాబు ఇచ్చారు. ఈ అవార్డు హెచ్‌సిఎ కుటుంబ సభ్యులందరీ కష్టానికి ప్రతిఫలమని జగన్మోహన్ రావు అన్నారు.

## వీసీ నియామకాలపై విచారణ చేయాలి

**హైదరాబాద్** వీసీ నియామకంలో జరుగుతున్న అవకతవకలు పై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ అన్నారు. ఈ అంశంపై తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రికి వినతి పత్రం ఇచ్చారు.

ఇంజనీరింగ్ కళాశాలలో బ్యాక్ డోర్ ద్వారా సీట్లను లక్షలకు అమ్ముకుంటున్నారు. ఇలీగల్గా సీట్లను అమ్ముకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మంత్రి మండలి సొంత మనుషులను, దోస్తులను వీసీలుగా నియమిస్తున్నారు. బీసీ ఏర్పాట్లకు కోట్లలో పార్టీ ఫండ్ ఇవ్వాలని ప్రచారం జరుగుతుంది. సీనియార్టీ ప్రకారం నిజాయితీగా నిస్వార్థంగా పనిచేసేవారిని వీసీలుగా నియమించాలి. బీ కేటగిరిలను ప్రభుత్వం అడ్డుకట్టవేయాలి. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపడతామని అన్నారు.

## పిల్లలను విక్రయించే ముఠా అరెస్టు

### - తరుణ్ జోషి, రాచకొండ సిపి

**రాచకొండ** రాచకొండ పోలీసులకు వచ్చిన సమాచారం ఆధారంగా పిల్లలని విక్రయించే ఈ ముఠా పట్టుబడింది. నెల నుంచి రెండేళ్ల వయసున్న పిల్లలను అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని రాచకొండ సీపీ తరుణ్ జోషి అన్నారు. వీరంతా పిల్లలు లేని వారికి ఈ పిల్లలను అమ్ముతున్నట్లుగా సమాచారం వచ్చింది.
ఇటీవల మేడిపల్లిలో శోభ రాణి, సలీం, స్వప్న లను అరెస్టు చేయడం జరిగింది. వారిని అరెస్టు చేసిన సమయంలో ఇద్దరు చిన్నారులను రక్షించాము. 23 రోజులు ఉన్న ఇద్దరు చిన్నారులని స్వాధీనం చేసుకున్నాము. మరింత లోతుగా ఈ కేసుదర్యాప్తు చేశాము. ఈ రాకెట్ తో సంబంధం ఉన్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లను పట్టుకున్నాము. మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశాము. ఢిల్లీ, పూణెల నుంచి చిన్నారులను తీసుకొచ్చి అమ్ముతున్నట్లు గుర్తించాము. ఈ కేసులో మొత్తం 16మంది మంది చిన్నారులను రక్షించాము. ఢిల్లీ,పూణెలోఉన్నవారిని పట్టుకోవడానికి ప్రత్యేక టీమ్ వెళ్ళిందని అయన అన్నారు.

## మలక్ పేట ఆర్టీవో కార్యాలయంపై ఏసీబీ దాడి

**హైదరాబాద్** మలక్ పేట ఆర్ టి ఓ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు .ఏసీబీ సిటీ రేంజ్-1 డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.కులశేఖర్, సీఐలు రాజేష్ రఘు నందన్.శివ కుమార్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగాయి. పలు రికార్డులను పరిశీలించి లోపాలను గుర్తించారు. తనిఖీలు నిర్వహించే సమయంలో కార్యాలయంలో 15 మంది ఇతరులను గుర్తించామని. వారి వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటామని తెలిపారు
ఏసీబీ అధికారుల తనిఖీలలో కార్యాలయం లోపలసజ్జ పై దాచిన పర్సు కి రూ.22 వేలు నగదు లభించడంపై పలు అనుమానాలు తలెత్తడంతో పాటు ఆశాఖ ఉద్యోగుల పనితీరుపై కూడా నివేదికను తయారు చేయనున్న ట్టు వివరించారు. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, ఏజెంట్ల పాత్రలపై సమగ్ర నివేదిక తయారు చేసినట్టు డీఎస్పీ తెలిపారు. ఈ నివేదికను ఏసీబీఉన్నతాధికారులను పంపించినట్టు వివరించారు. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎస్పీని కలిసిన పులివర్తి నాని

**తిరుతి** మే 14న పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరిగిన ఘటన,టిడిపి నేతలపై కేసులు నమోదవుతున్న తరుణంలో తిరుపతిలో ఎస్పీని టిడిపి నేత నాని కలిశారు.దాడికి పాల్పడిన వ్యక్తుల వివరాలు, అసలు నిందితులను వదిలేసి అమాయకులను కేసులో ఇరికించారని దృష్టికి తీసుకెళ్ళారు. కేసుల్లో ౦1 నుంచి ౦9 వరకు దాడికి పాల్పడిన నిందితులు ఉన్నారని, మిగిలిన వారంతా అమాయకులన్న నాని భౌతికంగా లేకుండా చేసేందుకు కేసులు పెడుతు న్నారని అన్నారు.అసలు పాత్రధారులు, సూత్రధారులను వదిలేశారన్న నాని 70 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.

## నిర్మాణంలో ఉన్న కేంద్రీయ విద్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్



**సిద్దిపేట** ఎన్సాసన్ పల్లిలో నిర్మాణంలో వున్నకేంద్రీయవిద్యాలయ భవనానని కలెక్టర్ మను చౌదరీ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా సంవత్సరం ప్రారంభం కావడానికి తక్కువ సమయం ఉన్నందున భవన నిర్మాణంలో పూర్తి చేయాల్సిన విద్యుదీకరణ, ప్లంబింగ్, పెయింటింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. విద్యాలయం ఆవరణ చుట్టూరు ఆటస్థలం కోసం కేటాయించిన స్థలాన్ని చదును చేసి విద్యార్థులు ఆడుకోవడానికి సిద్ధం చేయాలని అన్నారు.
పాఠశాలల్లో ఉన్న బావిని పూడ్చుడానికి, మెయిన్ గేట్ వద్ద విద్యుత్ వైర్లు తలగకుండా ఎత్తు స్తంభాన్ని ఏర్పాటు చేయడానికి, విద్యాలయానికి మరియు విద్యాలయ క్వార్టర్స్ మధ్య నుండి వెళ్లే రహదారికి ప్రత్యామ్నాయంగా 250 మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేశ్వరిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ మహేష్, సిద్దిపేట అర్బన్ తహసిల్దార్, విద్యాలయం నిర్మాణ ఎగ్జిక్యూటివ్ నేషనల్ ప్రాజెక్ట్ కన్స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ ఏఈ గంగాధర్, పంచాయతీరాజ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ మండలంలో ఘనంగా ఎన్టీఆర్ 101 జయంతి జన్మదిన వేడుకలు



పరవాడ మండలంలో వెన్నలపాలెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సగృహము యువ నాయకుడు బండారు అప్పలనాయుడు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101 జయింతి వేడుకలు ఘనంగా నిర్వహించరు ఈ సందర్భంగా టీడీపీ నాయుకులు మాట్లాడుతూ,తెలుగుజాతి వాడిని,వేడిని, పౌరుషాన్ని తెగువని ప్రపంచ నలుమూలలా చాటి చెప్పి, కులం, మతం, ప్రాంతం మరియు రాజకీయ పార్టీలకు అతీతంగా అభిమానాన్ని సంపాదించుకున్న ఏకైక వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు నన్నారు. సామాన్యుడికి రాజకీయ చైతన్యం తెచ్చి బడుగు బలహీన వర్గాలు, ఎస్ సి, ఎస్ టీ, , మైనారిటీలకు రాజకీయ వేదిక కల్పించి తెలుగుదేశం పార్టీని స్థాపించి నవమాసాల్లోనే తెలుగు బాహుటను ఎగురవేసి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అధికారం చేపట్టిన మహా నాయకుడు ,అని ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అని చెప్పి పేద ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన మహా వ్యక్తి నందమూరి తారకరామారావు అని సంక్షేమ పథకాలకు ఆజ్యం పోసి ఆడపడుచులకు అన్నగా, బడుగులకు దేవుడిగా రాష్ట్ర ప్రజాల మనసుల్లో ఈరోజుకు సజీవంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ సీనియర్ నాయుకులు పయిల జగన్నాధరావు,మాసవరపు అప్పలనాయుడు,టీడీపీ పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న,పయిల రామచంద్రావు,రథల సన్యాసిరావు,పయిల అక్కునాయుడు,సన్యాసినాయుడు,పయిల కృష్ణ,పయిల బుజ్జి మరియు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

**తుగ్గలి** మండల వ్యాప్తంగా రైతులకు ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తనాలను మంగళవారం రోజున మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ తుగ్గలి మండలానికి 2450 క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తనాలను కేటాయించగా వాటిని రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.రైతులను దృష్టిలో ఉంచుకొని వేరుశనగ విత్తనాలు కొరత ఉండడంతో మరో 2000 క్వింటాళ్ల కే6 రకం వేరుశనగ విత్తనాలు కావాలని ఉన్నత అధికారులను కోరినట్లు ఏవో పవన్ కుమార్ తెలియజేశారు. ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు రాగానే రైతులకు వేరుశనగ విత్తనాల కొరకు టోకెన్లను జారీ చేసి పంపిణీ చేస్తామని ఏవో పవన్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ స్రవంతి,విఏఏ లోహిత్ కుమార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మైండ్ గేమ్..

**విజయవాడ :** నార్త్ లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు సౌత్ లో ఎక్కువ సీట్లు వస్తాయని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారన్నారని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. అమిత్ షా వ్యాఖ్యలు కూడా ఇదే ఉద్దేశంతో మాట్లాడి ఉండవచ్చన్నారు. రెండు రోజుల కిందట అమిత్ షా ఏపీలో పదిహేడు లోక్ సభ సీట్ల గెలవబోతున్నట్లుగా ప్రకటించారు. ఈ సంఖ్యపైనే అమిత్ షా స్పందించారు. ఈవీఎంల్లో ఫలితాలు నిక్షిప్తమయ్యాక ఊహగానాలతో లాభమేంటని సజ్జల ప్రశ్నించారు. మంగళవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మాచర్ల ఘటనలపై టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని సజ్జల ఆరోపించారు. పోలింగ్ కేంద్రంలోని పిన్నెల్లి వీడియో ఎలా బయటికి వచ్చిందో చెప్పాలన్నారు. టీడీపీ నేతలు ఈవీఎంలు ధ్వంసం చేసిన వీడియోలు ఎందుకు బయటకు రాలేదని... ఈవీఎంలు ధ్వంసం అయిన అన్నిచోట్ల వీడియోలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మాచర్ల విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరగడం లేదన్నారు. బెట్టింగ్ ల కోసం,సోషల్ మీడియా లో ప్రచారం కోసం ప్రయత్నాలు చేయడం లేదన్నారు. అన్యాయం జరిగింది కాబట్టి రీ పోలింగ్ అడిగామని, టీడీపీ ఎందుకు రీ పోలింగ్ అడగలేదని సజ్జల ప్రశ్నించారు. మా కార్యకర్తలపై జరిగిన దాడులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల కమిషన్ బాబు వైరస్ తో ఇన్ఫెక్ట్ అయిందన్నారు. బాధితులకు పార్టీ తరపున అండగా నిలుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఖచ్చితంగా ఆదుకుంటామన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేసేందుకే కేంద్రంలో ఉన్న పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నట్లుందన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఓట్లు తమకే పడ్డాయని టీడీపీ ప్రచారం చేసుకుంటోందని ..కానీ ఉద్యోగులంతా తమ వెనుకే ఉన్నారని సజ్జల అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు లేనిపోని నిబంధనలు అంటగడుతున్నారని సజ్జల మండిపడ్డారు.పోస్టల్ బ్యాలెట్ పై సీఈఓ నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు ఇచ్చారన్నారు. బీజేపీ తో చంద్రబాబు పొత్తు తర్వాత బాబుకి అనుకూలం గా ఈసీ వ్యవహరిస్తుందని ఆరోపించారు. సీఎస్ ను తప్పించాలనే టార్గెట్ తో రెండు నెలలుగా ప్రయత్నం చేస్తున్నారని సజ్జల ఆరోపించారు. ఉగ్రవాది లాగా సిఎస్ పై దాడి చేస్తున్నారన్నారు.

## రాష్ట్ర గీత వివాదం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర గీతం వివాదం రాను రాను రాజుకుంటోంది. కీరవాణి మ్యూజిక్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ నేతలు గొంతులు సవరించుకుంటున్నారు. ఇవాళ దీనిపై సుదీర్ఘమైన విమర్శలతో ట్వీట్ చేసిన బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రేవంత్ సర్కారుపై విరుచుకు పడ్డారు. కీరవాణి సంగీత సమకూర్చడానికి ఇది నాటు నాటు పాట కాదని... తెలంగాణ రణ నినాదమని గర్జించారు. అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర గీతంపై 'ఆంధ్రా' సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి పెత్తనం ఏంది భై ? గీత స్వరకల్పనకు మళ్లీ ఇప్పుడేం అవసరమొచ్చింది? అయినా తెలంగాణ కవులపై ఆంధ్ర సంగీత దర్శకుల పెత్తనం ఇంకెంత కాలం? అదీ తెలంగాణ వచ్చి పదేళ్లయినంక? అంటూ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ... కీరవాణి స్వరకల్పన చేయడానికి ఇదీ "నాటు నాటు" పాట కాదు. నాటి ఆంధ్ర పాలకుల పెత్తనంపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన వందల మంది అమరుల త్యాగాలు, 4 కోట్ల ప్రజల కలల ప్రతి రూపం. ఒక రణ నినాదం. ధిక్కార స్వరం. అందెశ్రీ ఇచ్చిన ఒరిజినల్ ట్యూన్‌తోనే ఈ గీతాన్ని యావత్తు తెలంగాణ ఆనాడు ఆలాపించింది. ఉస్మానియా యూనివర్సిటీలో జనవరి 3, 2011 విద్యార్థి గర్జనలో లక్షల మంది ప్రజలు ఈ గీతాన్ని సామూహికంగా ఆలాపించిన తీరు చూసుంటే మీరు ఈ దుస్సాహసం చేయరు. మీరప్పుడు అక్కడ ఉండే అవకాశం లేదు కాబట్టి బహుశా మీకిది తెల్వదు. నేనారోజు అక్కడ ఉన్న కాబట్టి చెబుతున్న." అని రాసుకొచ్చారు. "టాలీవుడ్, తెలంగాణ ఉద్యమం వేరువేరు. టాలీవుడ్ వినోదం కోసం ఉంది.

# ఐఈడీ పేలి మహిళకు గాయాలు

**బీజాపూర్** నక్సలైట్ల ప్రభావిత ప్రాంత మైన బీమాపురం గ్రామంలో నక్సలైట్లు అమర్చిన ఐఇడి పేలి మడకం సుక్కి అనే మహిళ గాయపడింది. గాయపడిన మహిళను మెరుగైన వైద్యం కోసం రాయపూర్ తరలించారు. ఈ ఘటనపై ఛత్తీస్గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ చాలా సీరియస్ గా స్పందించారు. గాయపడిన మహిళ కాలు బాగా దెబ్బతిన్నదని తెలిపారు

## రవాణా శాఖ చెక్ పోస్ట్‌లో
# ఏసీబీ సోదాలు

**భద్రాద్రి కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట బోర్డర్ చెక్ పోస్ట్ లో ఏసీబీ అధికారుల ఆకస్మిక తనిఖీలు చేసారు.లారీ డ్రైవర్ల రూపంలో వచ్చిన అధికారులు సాధారణ లారీల నుంచి భారీ వాహనాలకు 200 నుంచి 1500 వరకు అక్రమ వసూళ్లకు చేస్తున్నట్టు గుర్తించారు.చెక్ పోస్ట్ లో నగదు కూడా లెక్కకు మించి దొరకడంతో బాధితుల నుండి లిఖితపూర్వకంగా ఫిర్యాదు తీసుకుంటున్నారు. పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తామని అధికారులు అంటున్నారు

# విత్తన దుకాణల దగ్గర ఉద్రిక్తత

**ఆదిలాబాద్** జిల్లా కేంద్రంలోని విత్తన దుకాణాల వద్ద స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.. డిమాండ్ రకం విత్తనాల కోసం జిల్లా నలుమూలల నుంచి పత్తివిత్తనషాపుల వద్ద పెద్దఎత్తున రైతుల పడిగాపులు కాసారు.. పత్తి విత్తనాలు అయిపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు.పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టారు. గాంధీ చౌక్ లో కుడా స్వల్ప ఉద్రిక్తత. నెలకొంది. షాపుల్లోకి దూసుకెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. రైతులను పోలీసులు అడ్డుకున్నారు. . తోపులాట జరగడంతో స్వల్ప లాటి చార్జ్ చేసారు.

## నిషేదిత బిటీ-3 నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొన్న సిపి- టాస్క్ ఫోర్స్ పోలీసులు..

**- ఇద్దరు నిందితుల అరెస్ట్**

**- 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాదీనం వాటి విలువ 16,50,000**

**రామగుండం** కల్తి నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలకు, ఆదేశాలకు అనుగుణంగా రైతులను నట్టేట ముంచుతున్న నకీల విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకరావడం, సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుందని దానిలో బాగంగా కర్ణాటక నుండి విత్తనాలు కొనుగోలు చేసి మహారాష్ట్ర నుండి, రామగుండం పోలీస్ కమిషనరేట్ మీదుగా కొంతమంది నిషేధిత బిటి-3 నకిలీ పత్తి విత్తనాలు అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న, సిబ్బంది లతో కలిసి మంచిర్యాల జోన్ లోని చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బతుకమ్మ వాగు వద్ద ఐచర్ వ్యాన్ ను ఆపి వారిని తనిఖీ చేయగా వ్యాన్ వాహనం లో పైన ఉల్లిగడ్డ బస్తాలు వేసుకొని వాటి క్రింద సుమారు 16,50,000 విలువైన 5.5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత బిటి-3 నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగింది. అనంతరం వారిని విచారించగ వారి పేర్లు సొల్లు పెద్దయ్య, సొల్లు హరికుమార్ అని, అట్టి పత్తివిత్తనాలు సుబ్బారావు, గుంటూరు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువెళు న్నానని తెలిపారు . ఇట్టి వ్యక్తులపై, చట్ట ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.నిందితుల వివరాలు..సొల్లు పెద్దయ్య-సురేష్ డీసీఎం ఓనర్ మరియు డ్రైవర్, కొత్తూరు గ్రామం, లక్షెట్టిపేట్ మండలం మంచిర్యాల జిల్లా. సొల్లు హరికుమార్, డీసీఎం వ్యాన్ క్లీనర్, స్వాధీన చేసుకొన్న వాటి వివరాలు,5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు, 180,000 నగదు, మూడు సెల్ ఫోన్లుఐచర్ వ్యాన్ ః.ఔనీ.ూ 19బ 3447, తదుపరి విచారణ నిమిత్తం నిందితులు నకిలీ పత్తి గింజలను సరఫరా చేయడానికి ఉపయోగించిన ఐచ్చర్ వ్యాన్ ను మరియు నకిలీ బిటి పత్తి విత్తనాలను స్వాదీన పర్చుకొని, స్వాదిన పర్చుకున్న వాటిని నిందితులను చెన్నూర్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.

నకిలీ విత్తనాలను మరియు అక్రమ రవాణా చేస్తున్న వారిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ అధికారులకు సిబ్బందికి సీపీ గారు రివార్డ్ లు అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, చిన్ను అగ్రికల్చర్ ఏవో గ్లాడ్సన్ పాల్గొన్నారు.

# బాణాసంచా దుకాణాలను పరిశీలించిన పోలీసులు

**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలో కౌంటింగ్ సందర్భంగా నిషేధజ్ఞలను వివరించిన ఆళ్లగడ్డ డిఎస్పి షేక్ షర్ఫుద్ధిన్ ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ సీఐ రమేష్ బాబుతో కలిసి ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ జూన్ 4న జరగనున్న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా గట్టి చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు

పట్టణ శివారులోని బాణాసంచా దుకాణాలను ఆళ్లగడ్డ డిఎస్పి షేక్ షేరుముద్దీన్ సిఐ రమేష్ బాబులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా డిఎస్పి దుకాణంలోని క్రాకర్స్ నిలువలను పరిశీలించారు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు బాణాసంచా పేలుస్తూ ఏ రాజకీయ పార్టీల వారు విజయోత్సవాలు నిర్వహించరాదన్నారు ఏ మేరకు దుకాణదారులు కూడా బాణాసంచా విక్రయించరాదని డిఎస్పి ఆదేశించారు ఈ సమావేశంలో ఎస్సైలు వెంకటరెడ్డి షేక్ నగీన పాల్గొన్నారు

## రెవిన్యూ అధికారులు రైతుల పొలాల ఆన్ లైన్ సమస్యను పరిష్కారం చేయాలి

**- సీపీఎం డిమాండ్**



**డోన్** రైతుల పొలాల సమస్యలను ఆన్లైన్లో పరిష్కారం చేయాలనీ సీపీఎం పార్టీ డిమాండ్ చేయసారు స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఉదయం సీపీఎం మండల కార్యదర్శి కోయలకొండ నాగరాజు, మండల కమిటీ సభ్యులు కొండన్న, ఏ వి బాస్కర్ రెడ్డి, టీ.శివరాం యస్ ఏ చిన్న రహిమాన్, యం మధు లు విలేఖర్లతో మాట్లాడుతు ఈ సంవత్సరం వర్షాలు ముందుగా కురువడం వలన రైతులు వ్యవసాయం పెట్టుబడి కోసం బ్యాంకులల్లో తీసుకున్న రుణాలను రినివల్ చేసుకుందామని బ్యాంకుల దగ్గరికి వేల్లి తీసుకున్న ఋణం కట్టగా ఫీల్డ్ ఆపిసర్ గారు అడంగల్, వన్ బి లను తీసుకరమ్మని చెప్పగా రైతులు మీా సేవ లేక సచివాలయం దగ్గరికి వెల్లి అడుగా మి పొలం లాక్ పడింది వి ఆర్ ఓ గారిని సంప్రదించండి అని చెప్పగా వి ఆర్ ఓ గారిని కలిసి రైతులు కలువగా, వి ఆర్ ఓ గారు మండల తహసీల్దార్ గారిని కలవాలని చెప్పుతున్నారని వారు తెలిపారు,అప్పులు తెచ్చి బ్యాంకులో ఋణం చెల్లించిన రైతులు అక్కడ ఇక్కడ తిరిగి విసిగిపోతున్నారని, బాధ్యత గల అధికారులు ఆన్ లైన్ సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు,పోయిన సంవత్సరం వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడ్డారని, ఈ సారైన వర్షాలు సరియైన సమయానికి వస్తే అధికారులు నిర్లక్ష్యం వలన ఆన్ లైన్ సమస్యలు సృష్టించారని, రెవిన్యూ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పకుండా సమస్య పరిష్కారం చూపాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు,రెవిన్యూ అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చేయక పోతే తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని వారు ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు,బ్యాంకు అధికారులు కూడ రైతులకు అనుకూలంగా క్రాప్ లోన్ రుణాలు రినివల్ చేయాలని బ్యాంకు అధికారులను కోరారు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి సత్కారం



**బద్వేలు :** బద్వేల్ మున్సిపాలిటీలోని వల్లెర వారి పల్లె గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పూర్తయిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి మున్సిపాలిటీ అధ్యక్షులు సివిల్ సప్లై డైరెక్టర్ సుందర్ రామిరెడ్డి సీనియర్ నాయకులు పుత్తా శ్రీరాములు దేవస్థాన కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి ఎంఆర్ఎఫ్ రమణారెడ్డి ముఖ్య నాయకులైన తిరుపాల్ రెడ్డి, అలా చెంచయ్య, బెల్లంసుబ్బారెడ్డి పళ్లెం సుబ్బారెడ్డి దండ శ్రీనివాసులు రెడ్డి జి సుబ్బారెడ్డి గార్ల దిబ్బయ్య కలిసి పోరుమామిళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నందు ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డికి శాలవా, పూలమాలలతో సత్కరించి దైవ ప్రసాదం అందజేయడం జరిగింది×

## పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో మాజీమంత్రి సోమిరెడ్డిపై కేసు నమోదు



**నెల్లూరు** ఏప్రిల్ 12న ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమిరెడ్డి పొదలకూరు మండలం చెర్లోపల్లి గిరిజన కాలనీలో మహిళలకు నగదు పంపిణీ చేశారని మాజీమంత్రి సోమిరెడ్డిపై కేసు అయింది. డబ్బుల పంపిణీ వ్యవహారాన్ని సాక్షాలతో సహా జిల్లా ఎన్నికల అధికారులకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఫిర్యాదు చేసారు. దానిపై జిల్లా ఎన్నికల అధికారి స్పందించారు. సర్వేపల్లి రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు ఫిర్యాదుతో సోమిరెడ్డిపై కేసు నమోదు చేసారు. ఐపీసీ 173-ఈ, ఆర్పీ యాక్ట్ 123 క్లాజ్-1 సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. ..

# లెక్కించే ప్రక్రియ శాంతియుతంగా నిర్వహించాలి

**- సూక్ష్మ పరిశీలకులు పాత్ర అత్యంత కీలకం**

**- ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు తప్పనిసరి**

**- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్**



**శ్రీకాకుళం** సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లను లెక్కించే ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు నిర్వర్తించే పాత్ర అత్యంత కీలకమని, సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు కలిసికట్టుగా పని చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ లెక్కింపు ప్రక్రియ సూక్ష్మ పరిశీలకులకు ఆదేశించారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో సార్వత్రిక ఎన్నికలు-2024 నేపధ్యంలో జూన్ 4 వ తేదీన నిర్వహించనున్న లెక్కింపు ప్రక్రియపై సూక్ష్మ పరిశీలకుల శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే 13 న పోలింగు రోజున ఎంతో కీలకమైన బాధ్యతలు నిర్వహించడం జరిగిందని, ఆ క్రమంలో సూక్ష్మ పరిశీలకుల మంచిగా పనిచేసారని, పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడం జరిగిందన్నారు. గత ఆరు నెలలుగా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు రిటర్నింగ్ అధికారులు నుంచి వివిధ స్థాయి లో అధికారులు సిబ్బంది తదితరులు పని చెయ్యడం జరిగిందన్నారు. పోలింగ్ రోజున మనందరం కలిసి కట్టుగా ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా కౌంటింగ్ దశకు చేరుకున్నట్లు తెలిపారు. అయితే మరో కీలక మైన బాధ్యతలు మనందరిపై ఉందని తెలిపారు. జూన్ 4 వ తేదీన ఓట్లను లెక్కించే ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమన్నారు. పోలింగ్ రోజున కష్టతరమైన విధులను, బాధ్యతలను సూక్ష్మ పరిశీలకులు ఎంతో ఇష్టంగా చేశారని తెలిపారు. జూన్ 4 వ తేదీన లెక్కింపు కేంద్రాల్లోని ప్రతి టేబుల్ వద్ద ఒక సూక్ష్మ పరిశీలకుని నియమించడం జరుగుతుందన్నారు. నిబంధనల మేరకు సజావుగా లెక్కింపు ప్రక్రియ పూర్తి చేయడానికి సూక్ష్మ పరిశీలకులు కృషి చేయాలని, పోస్టల్ బ్యాలెట్, ఈటీపిబిఎస్, ఈవిఎమ్ లలో ఓట్లు, వివి పాట్స్ ఓటర్ స్లిప్స్ లెక్కింపు చెయ్యాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సూక్ష్మ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు పోలింగ్ రోజు ఎంతో బాద్యతాయుతంగా విధులు నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్‌లను నిర్వహించడం, ఎలక్ట్రానిక్‌గా ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఇఃఖూ), ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌లు (ఇఏఓ) మరియు ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్స్ (ఎఏఖఆ ట్రయల్స్) వంటి వివిధ అంశాలను మైక్రో అబ్జర్వర్స్ నిశితంగా పరిశీలించడం ఉంటాయన్నారు. పవర్ ఫాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి స్థాయిలో ఈ మొత్తం ప్రక్రియ ను వివరించడం జరిగిందన్నారు. కొన్ని సందర్భలలో పరిశీలకులుగా తీసుకోవలసిన జాగ్రత్తలు విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

వాటికి అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు నిర్ణయాలు తీసుకుంటారని జిల్లా ఎన్నికల అధికారి తెలియ చేశారు. ఫ్రీ, ఫెయిర్, పారదర్శకంగా ఓట్ల లెక్కింపు చెయ్యడం మీా అందరిపై ఉన్న ప్రాధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపులో పరిశీలన ప్రక్రియ లో అత్యంత జాగ్రత్తగా ఉండాలని , ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించడం లో మీా మీా వంతు పనితనం ముఖ్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు తప్పనిసరి అని లేక్కింపు కేంద్రం వద్ద అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతుల కార్యక్రమం లో నోడల్ అధికారి ఎన్ బాలాజీ, మాస్టర్ ట్రైనర్లు శేషగిరి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, ఎల్డిఎం సూర్య కిరణ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వ మోహన్ రెడ్డి, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

## మీకు పల్లీలు తినే అలవాటు ఉందా? అయితే మీరు లక్కీ.. ఎందుకంటే..



తినే అలవాటు ఉందా? అయితే, రోజూ కొద్ది మోతాదులో తింటే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. పల్లీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కార్డియో వాస్క్యులర్ వ్యాధులు వచ్చే ఆస్కారం చాలా తక్కువని పరిశోధనల్లో తేలింది. అయితే, రోజూ సగటున ఎన్ని పల్లీలు తినాలి? అంటే, ఏ సమయంలోనైనా ఫర్వాలేదు కానీ.. 4-5 వేరు శెనగలు అంటే.. పది గింజల వరకే తినాలట. దీని వల్ల కెమికల్ స్ట్రోక్/కార్డియో వాస్క్యులర్ సమస్య దరిదాపుల్లోకి కూడా రాదని చెబుతున్నారు జపాన్లోని ఒసాకా యూనివర్సిటీకి చెందిన పరిశోధన బృందం సభ్యులు. పల్లీల్లో గుండెకు మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలోని మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, పాలీ అన్శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, మినరల్స్, విటమిన్స్ వంటివి మంచి చేస్తాయి. అలాగే అధిక రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్ను నియంత్రణలో ఉంచుతాయని కూడా జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.

## మిజోరాంలో ఎడతెరిపి లేకుండా
# భారీ వర్షాలు

**- రాతి క్వారీ కుప్పకూలి 10 మంది మరణించారు**



**మిజోరాం :** మిజోరాంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా పడుతున్న వానలకు ఐజ్వాల్ శివార్లలో ఓ రాతి క్వారీ కుప్పకూలి 10 మంది మరణించారు. మరికొంతమంది శిథిలాల క్రింద చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. వెంటనే పోలీసులతోపాటు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.ఐజ్వాల్ పట్టణం దక్షిణ శివార్లలోని మెల్తుమ్, హ్లిమెన్ మధ్య ప్రాంతంలో మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో పలువురు తప్పిపోయినట్లు పోలీసులు తెలిపారు. వర్షం కురుస్తుండడంతో సహాయక చర్యలు నెమ్మదిగా కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో ప్రాణనష్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.రాష్ట్రంలో రెమాల్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. తుపాను హెచ్చరికల దృష్ట్యా.. రాష్ట్రంలోని దక్షిణ జిల్లాలకు రెడ్ అలర్ట్, ఉత్తర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. హంథర్ వద్ద జాతీయ రహదారి 6పై కొండచరియలు విరిగిపడటంతో ఐజ్వాల్ నుంచి ఇతర ప్రాంతాలకు రవాణమార్గాని అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. ఇక, నదుల నీటి మట్టాలు కూడా పెరుగుతున్నాయని.. నదీతీర ప్రాంతాల్లో నివసించే చాలా మంది ప్రజలను ఖాళీ చేయించినట్లు మిజోరాం డిజిపి వెల్లడించారు.

# తెలంగాణలో విత్తనాల లొల్లి...

**అదిలాబాద్ :** తెలంగాణలో విత్తనాలపై లొల్లి మొదలైంది. వర్షాలు రాక ముందు నుంచే విత్తనాల అమ్మకాలు షురూ చేసిన ప్రభుత్వానికి కష్టాలు తప్పడం లేదు. సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నటైంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఘటన మరింత విమర్శలపాలు చేస్తోంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం అన్నదాతులు రోడ్డు ఎక్కారు. భారీగా వచ్చిన రైతులను కంట్రోల్ చేయడానికి పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. దీనిపై ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్ కోతలతో అల్లాడిపోతుంటే ఇప్పుడు ప్రభుత్వం విత్తనాలు కూడా అందివ్వలేని దుస్థితిలో ఉందా అంటూ ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ప్రతి సారీ ఇలాంటి పరిస్థితి ప్రజలకు తప్పడం లేదని బీఆర్ఎస్ నేతలు ఫైర్ అవుతున్నారు. విత్తనాల కోసం వారం రోజులుగా పడిగాపులు కాస్తున్న రైతులపై లాఠీ ఛార్జ్ చేయడం ఏంటని ఆ పార్టీ ప్రశ్నిస్తోంది. కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు రోజురోజుకు అధికమవుతున్నాయని కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులని ప్రబుత్వం ఏం చేయలేకపోతోందని మండిపడుతోంది. అదిలాబాద్ లాఠీచార్జ్‌ని తీవ్రంగా ఖండించారు మాజీ మంత్రి కేటీఆర్.రైతన్నలపైన దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలపైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అన్నారు. “విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం. ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి. ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల్లో రాష్ట్ర వ్యవసాయాలను ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయింది. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. మార్పు తెస్తాం, ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ తీసుకువస్తామన్న మార్పా?. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు అన్నింటిని సాఫీగా అందుకున్నది. కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమార అయింది. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం.”ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికిచేరుకుంది. రైతన్నలపై చేసిన దాడికి క్షమాపణ చెప్పాలి. రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వ్యవసాయ వ్యవసాయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న టైంలో సీఎం ఎన్నికల ప్రచారం పేరిట, ఢిల్లీ పర్యటన పేరిట రాజకీయాలు చేయడం ఏంటీ. “ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపై ఉన్నత స్థాయి సమీక్ష ఏర్పాటు చేయాలి. రైతన్నల కష్టాలు తొలగించే విధానం తీసుకురావాలి. లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి” అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లో విత్తనాల కోసం వచ్చిన రైతులపై లాఠీఛార్జ్ చేయడాన్ని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖండించారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీలో వచ్చిన మార్పు అంటూ ప్రశ్నించారు. పాలన గాలికి వదిలేసి మంత్రులు, ఉపముఖ్యమంత్రి, ముఖ్యమంత్రులు ఇతర రాష్ట్రాల ప్రచారానికి వెళ్తారా అంటు నిలదీస్తున్నారు. “పత్తి విత్తనాలే కాదు .. ఎరువు కింద ఉపయోగించే జీలుగ విత్తనాల కోసం కూడా రైతులు ఆందోళనలు చేయాల్సి రావడం దురదృష్టకరం. జీలుగ విత్తనాలకే దిక్కులేదు. ఇక అసలు విత్తనాలు ఇస్తారన్న నమ్మకం రైతులలో ఎలా కలిగిస్తారు”రైతులకు విత్తనాలు ఇవ్వలేని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణ చెప్పాలి అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్దత, నిర్లక్ష్యం కారణంగా మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని మండిపడ్డారు.”కాంగ్రెస్ వచ్చి రాష్ట్రంలో పాతరోజులు మళ్లీ తెచ్చింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లు కనిపిస్తున్నాయి. తాజాగా లాఠీఛార్జీలు మొదలయ్యాయి. “”రైతులు అడుగుతున్నది రేషన్ బియ్యం కాదు. మనిషికి రెండు విత్తన ప్యాకెట్లు మాత్రమే ఇవ్వడానికి ఎందుకంత కష్టం. రైతులు అడుగుతున్నది పంట పండించడానికి కావాల్సిన విత్తనాలు. ఆరునెలలలో వ్యవసాయ తిరోగమనం మొదలైంది. ఒకవైపు అకాలవర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాటుకు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని విడిచిపెట్టి కేరళ, పంజాబ్‌లలో పర్యటిస్తున్నారు. విత్తనాల కొరత గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు””రాష్ట్రంలో ప్రచారం ఫుల్లు .. పాలన నిల్లు అన్నట్లు సాగుతోంది. వెంటనే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి. ఏఏ జిల్లాలలో ఎంతెంత ఎరువులు, విత్తనాలు ఉన్నది శ్వేతపత్రం విడుదల చేయాలి” అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# అదిలాబాదులో రైతులపై పోలీసులు ఎటువంటి లాఠీ చార్జ్ జరపలేదు.

**- రైతుల తోపులాట జరగకుండా క్రమబద్ధీకరించడం కోసం పోలీసుల బందోబస్తు ఏర్పాటు.**

**- పోలీసులతో రైతులకు తోపులాట జరిగింది అనేది అవాస్తవం.**

అవస్తవ వార్తలు ప్రచురించిన, ట్రోలింగ్ ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఈరోజు రైతులు విత్తనాల దుకాణాల వద్ద క్రమబద్ధీకరించడం కోసం, రైతుల క్షేమం కోసం వరుస క్రమంలో ఉంచడం పోలీసుల విధి.

ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం ఆదిలాబాద్ లో పత్తి విత్తనాల కొనుగోలు కోసం దుకాణాల వద్దకు వచ్చిన రైతులను పోలీసులు అడ్డుకున్నారని, చదరగొట్టారన్నది అవాస్తవం, రైతుల బాగు కోసం ఎటువంటి అపాయం జరగకుండా, వారి క్షేమం కోసం సదుద్దేశంతో రైతులందరినీ ఒక క్రమబద్ధీకరణతో వరుస క్రమంలో ఏర్పాటు చేయడం కోసం పోలీసు సిబ్బంది బందోబస్తు విధులను నిర్వర్తిస్తుంటారని గ్రహించాలి. దుకాణాల్లోకి దూసుకెల్లకుండా ప్రశాంతంగా రైతులను క్రమబద్ధీకరణలో వరుస క్రమంలో విత్తనాలను సేకరించి తిరిగి వెళుతున్నారని గ్రహించాలి. ఎటువంటి ఆందోళనకర పరిస్థితులు ఆదిలాబాద్ లో ఏర్పడలేదు. రైతులతో తీవ్ర వాగ్వాదం, తోపులాట అనేది జరగలేదు. పోలీసులు ఏ యొక్క రైతుపై కూడా లాఠీచార్జ్ చేయడం అనేది జరగలేదని గమనించాలి. ఇలాంటి ఆందోళనకర అవాస్తవమైన, వార్తలను ప్రచురించి ప్రశాంతమైన రైతులకు ఇబ్బందికర పరిస్థితిని తీసుకురాకూడదు. అవస్తవమైన వార్తలను,ట్రోలింగ్ లను ప్రచురించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భారత్‌ను 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చుతాం

చేశారు. ఆ దిశగా తాము అడుగులు వేస్తున్నామని, అందుకు తమ వద్ద రోడ్ మ్యాప్ ఉందన్నారు.

### మా హయాంలోనే 5వ ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం

ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ లక్ష్యాల గురించి మాట్లాడుతూ, '11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ముందు 5వ స్థానానికి తీసుకొచ్చాం. భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థను 3వ స్థానానికి చేర్చుతాం. తాము కేంద్రంలో అధికారంలో ఉన్న సమయంలో ఇది జరుగుతుంది. మా హయాంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడంతో పాటు పేదలకు నిత్యావసర సరుకులు అందేలా పలు చర్యలు తీసుకున్నామని' వివరించారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చడంలో ఆర్థిక వృద్ధికి ప్రాముఖ్యత ఉందన్నారు. దేశం ఆర్థికంగా వృద్ధి చెందితేనే ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

### సవాళ్లను అధిగమించి, ఫలితాలు సాధిస్తాం

భవిష్యత్తులో భారత్‌ను 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉందని ప్రధాని మోదీ చెప్పారు. రెండంకెల స్థానం నుంచి 5వ ఆర్థిక వ్యవస్థగా అవతరించాం కానీ, 3వ స్థానానికి చేరుకోవడం అంత తేలిక కాదన్నారు. అయితే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలో గత దశాబ్దకాలం నుంచి కేంద్రం చేపట్టిన కార్యక్రమాలతో నమ్మకం పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాక ఎన్డీఏ 3.0లో మరిన్ని విజయాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. వ్యవస్థలపై మరింత నమ్మకం పెరగడంతో ఏదైనా సాధించవచ్చు అని భావిస్తున్నాం. ఆర్థిక వ్యవస్థల్లో మరో అడుగు ముందుకు వేసేందుకు తమ ప్రభుత్వం మొత్తం పనిచేస్తోందన్నారు. అందుకుగానూ ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన టాస్కులు ఇచ్చాం. కొత్త ప్రభుత్వం ఏర్పడినట్లుగా భావించి నిరంతరాయంగా శ్రమిస్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. అంకితభావం, నిబద్ధత ఉంటే కఠినమైన సవాళ్లను ఎదుర్కొని ఆశించిన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# పిచ్చోడి చేతిలో రాయిలాగా తెలంగాణలో పరిపాలన

తొలగించాలన్న కక్షతో రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించబోమని, పౌరుషానికి ప్రతీకైన ఓరుగల్లు సాక్షిగా ప్రభుత్వ సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తామని హెచ్చరించారు. తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు కేటీఆర్. ఇదేం రెండు నాల్కల వైఖరి? ఇదెక్కడి మూర?పు ఆలోచన అంటూ ఎక్స్(ట్విట్టర్)వేదికగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు.కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం? చార్మినార్చిహ్నం అంటే మీకెందుకంత చిరాకు అని సీఎం రేవంత్రెడ్డిని కేటీఆర్నిలదీశారు. అవి రాచరికపు గుర్తులు కావని, వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు అని చెప్పుకొచ్చారు.ఆ రెండు వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలని కేటీఆర్వ్యాఖ్యానించారు. జయజయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా అని ప్రశ్నించారు. కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప అనీ, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్అని తెలిపారు. అధికారిక గీతంలో కీర్తించి! అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా? అంటూ ప్రశ్నించారు. చార్మినార్అంటే ఒక కట్టడం కాదని విశ్వనగరంగా ఎదిగిన హైదరాబాద్‌కు ఐకాన్అన్నారు కేటీఆర్. కాకతీయ కళాతోరణం అంటే ఒక నిర్మాణం కాదని సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకమని కేటీఆర్వివరించారు. తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి వీటిని తొలగించడమంటే తెలంగాణ చరిత్రను చెరిపేయడమే అని కేటీఆర్ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమేనని ధ్వజమెత్తారు. కాంగ్రెస్పాలిస్తున్న కర్ణాటక అధికారిక చిహ్నంలోనూ రాచరికపు గుర్తులున్నాయన్నారు. మరి వాటిని కూడా తొలగిస్తారా, లేదా చెప్పాలంటూ ప్రశ్నించారు.'భారత జాతీయ చిహ్నంలోనూ అశోకుడి స్థూపం నుంచి స్వీకరించిన మూడు సింహాలున్నాయి జాతీయ పతాకంలోనూ దశాబ్దాలుగా ధర్మచక్రం ఉంది వాటి సంగతేంటో సమాధానం ఇవ్వండి..??' అని కేటీఆర్ నిలదీశారు. కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులనూ పూడ్చేస్తారా ?ఒకప్పుడు రాచరికానికి చిహ్నంగా ఉన్న అసెంబ్లీని కూల్చేస్తారా ? అని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారు రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా.? గత పదేళ్లుగా ప్రభుత్వ అధికారిక చిహ్నంపై యావత్ తెలంగాణ సమాజం ఆమోద ముద్ర ఉంది సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకమూ ఉంది రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించం. పౌరుషానికి ప్రతీకైన ఓరుగల్లు సాక్షిగా మీ సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తాం.! తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం అంటూ హెచ్చరించారు.పిచ్చోడి చేతిలో రాయిలాగా మారింది తెలంగాణలో పరిపాలన'ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ తయారు చేసిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా-జమునా తహజీబుకి ప్రతీకలైన కాకతీయ తోరణం, చార్మినార్ ఉంటె అది రాచరిక పోకడనట, కానీ రాష్ట్ర గీతంలో మాత్రం అదే చార్మినార్ గురించి "గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్" అని పాడుకోవాలి "కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప" అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి, అసలు ముఖ్యమంత్రికి గాని, ఆయన మంత్రిమండలిలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా ?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

# కోడ్ ముగియగానే రేషన్ కార్డులు

పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి ఎక్స్(ట్విట్టర్)వేదికగా తెలిపారు. అంతేగాక, ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అర్హులందరికీ కొత్త పెన్షన్లు కూడా ఇస్తామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఆగస్టు 15వ తేదీ లోగా రైతు రుణమాఫీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అన్ని గ్రామాల్లో పాఠశాలలు, రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తామని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసా రెడ్డి పునరుద్ఘాటించారు. 'ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే ఎప్పటి నుండో ఆగిపోయి ఉన్న రేషన్ కార్డులు ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయడం జరుగుతుంది' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి పదేళ్లు అవుతున్నా కొత్త రేషన్కార్డులు మాత్రం లబ్ధిదారులకు జారీ చేయకపోవడం గమనార్హం. సంక్షేమ పథకాలు ఏవైనా లబ్ధిదారుడి వరకు చేరాలంటే రేషన్కార్డు తప్పనిసరిగా ఉండాలి. కానీ, గత బీఆర్ఎస్ప్రభుత్వం రేషన్కార్డును పదేళ్లుగా చేపట్టకపోవడం శోచనీయం. దీంతో సంక్షేమ పథకాలు అందుకునే వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ అడగరా.?

తెలంగాణ అంటే రాచరికానికి వ్యతిరేకమని, త్యాగాలు పోరాటాలు గుర్తుకు వస్తాయన్నారు. అవి గుర్తుకు వచ్చేలా చిహ్నం, గేయం రూపొందిస్తున్నామని తెలియజేశారు.

### నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా కాళేశ్వరంపై చర్యలు

తెలంగాణలో విద్యుత్ సమస్య లేదని వినియోగం పెరగడంతో సరఫరాలో కొన్నిచోట్ల అవాంతరాలు ఏర్పడుతోందన్నారు. అసెంబ్లీలో చర్చించాల్సిన ప్రజా సమస్యలు చాలా ఉన్నాయని, ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అవన్నీ చర్చిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నిపుణులు చెప్పింది మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. దాని ఆధారంగానే ముందుకు వెళ్తామన్నారు.

### అధికార దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలే రాలేదన్న రేవంత్

పక్క రాష్ట్రంలో పోలీసు అధికారులందరినీ కూడా ఎన్నికల సమయంలో ట్రాన్స్ఫర్ చేశారని, తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్ఫర్‌లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఎన్నికలు జరిగాయని, స్వేచ్ఛాయుత వాతావరణంలో రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చేశామని ప్రతిపక్షాలు సైతం ఆరోపణలు చేయలేదని గుర్తు చేసారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కోసం సోనియాను ఆహ్వానించేందుకు రేవంత్ ఢిల్లీ వచ్చారు.

# జగన్ మద్దతు కోసం జాతీయ పార్టీ రాయబారం.?

వస్తుందని అభిప్రాయపడుతున్నారు. దీంతో జగన్ మద్దతు కోసం జాతీయ పార్టీలు అప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టాయి. ఎన్నికల ఫలితాలలో ఎంపీ స్థానాలు ఎక్కువగా గెలుచుకుంటే, కచ్చితంగా కేంద్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా జగన్ కీలకం అవుతారు. దీనిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి నుంచి వైసీపీకి రాయబారాలు మొదలుపెట్టినట్టు తెలుస్తోంది.వైసీపీకి ఎక్కువ ఎంపీ సీట్లు వచ్చినా ఎన్డీఏ కూటమిలో టీడీపీ ఉండడంతో బీజేపీకి మద్దతు ఇచ్చే ఛాన్స్ లేదు.

దీంతో ఇండియా కూటమి నేతలు జగన్ మద్దతు పొందేందుకు తీవ్రంగానే ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ ఏపీలో టీడీపీతో కలవడంతో, తమతో కలిసి రావాలని ఇండియా కూటమి నేతలు జగన్‌పై ఒత్తిడి చేస్తున్నారట.అయితే జగన్ మాత్రం ఎవరు అధికారంలోకి వచ్చినా తమ మద్దతు కావాలంటే ఏపీకి ప్రత్యేక హోదాపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నారట. దీనిపై జాతీయ నాయకులు సానుకూలంగానే స్పందించినట్టు తెలుస్తోంది.మాకు మద్దతివ్వండి. మీకు ఏం చేయాలన్నా.. మేం అధికారంలోకి రాగానే చేసి పెడతాం" అని జగన్‌కు కూటమి కీలక నేత ఒకరు హామీ ఇచ్చినట్టుగా తెలిసింది. దీనిపై వైసీపీ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాల్సి ఉంది.

## హైదరాబాద్ శివారులో

# పిల్లల విక్రయ ముఠా గుట్టురట్టు

పెంచే స్థోమత లేకనో లేక కాసులకు కక్కుర్తి పడో బిడ్డలను అమ్ముకుంటున్నారు. ఇటీవల కాలంలో బిడ్డల అమ్మకాలకు దళారులు కూడా ఏర్పడి లక్షలకు లక్షలు సంపాదించుకుంటున్నారు. పిల్లలు లేని తల్లిదండ్రులకు కాసుల ఆశ చూపించి నెలల రోజుల పిల్లలను కొనుగోలు చేస్తున్నారు. ఒకరి నుంచి మరొకరికి బిడ్డలను చేతులు మారుస్తు కాసులు సంపాదిస్తున్నారు. అలా కొనుగోలు చేసిన పిల్లలను కఠిన జీవితానికి బలి చేస్తున్నారు.

### 16 మంది చిన్నారుల్ని కాపాడిన రాచకొండ పోలీసులు

రాచకొండ కమిషనరేట్ పరిధిలో పిల్లల విక్రయాల ఘటన సంచలనం రేపుతోంది. పిల్లలను విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. 16 మంది చిన్నారులను మేడిపల్లి పోలీసులు కాపాడారు. రక్షించిన చిన్నారుల్లో తెలంగాణకు చెందిన వారే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన పిల్లలు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తాజాగా మేడిపల్లిలో పసికందు విక్రయంతో ఈ ముఠా ఆగడాలు బయటపడ్డాయి. మొత్తం 16 మంది పసి బిడ్డలను ఈ ముఠా విక్రయించినట్లు గుర్తించారు. ఫిర్జాదిగూడలో 4.5 లక్షల రూపాయలకు చిన్నారిని ఆర్ఎంపీ శోభారాణి విక్రయించారు. ఆర్ఎంపీ, ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంత కాలంగా హైదరాబాద్ శివారులో పసి పిల్లల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మేడిపల్లి కేంద్రంగా చిన్నారుల అమ్మకాలు కొనసాగిస్తున్నారు. స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ ఇతర రాష్ట్రాల నుంచి పిల్లల్ని తీసుకుని వచ్చి పిల్లలు లేని తల్లిదండ్రులకు అమ్ముతున్నారు. ఒక్కో పిల్లాడిని దాదాపు లక్ష నుంచి రూ. 5 లక్షల నగదుకు ఈ ముఠా విక్రయిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న బాలల హక్కుల సంఘం ఈ విషయాన్ని బట్టబయలు చేసింది. ఈ ముఠా ఆగడాలపై పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ముఠాను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో ఓ తల్లీకొడుకుతో పాటు ఇద్దరు ముఠా సభ్యులు ఉన్నారు. మరోవైపు పిల్లలను కొన్న పేరెంట్స్ పైనా పోలీసులు కేసులు నమోదు చేశారు. పిర్జాదిగూడ రామకృష్ణ నగర్‌లో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అడ్డాగా మూడు నెలల పసికందు నుంచి ఏడాది పిల్లల వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. 16 మంది చిన్నారులను ట్రేస్ చేసి పోలీసులు వారిని కాపాడారు. ఇప్పటి వరకు మొత్తం 50 మందిని అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. అక్షర జ్యోతి ఫౌండేషన్ స్టింగ్ ఆపరేషన్‌లో ఈ అవాక్కయ్యే ఘటన వెలుగులోకి వచ్చింది. ఆర్థిక స్థోమత లేని తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారిని పోషించడం మీకు భారమంటూ తల్లులకు చెప్పి మానవత్వంతో పిల్లలు లేనివారికి దత్తత ఇస్తామంటూ నమ్మించి విక్రయాలు చేస్తున్నారు.

### పోలీసులు పేర్కొన్న నిందితులు..

ఏ1 శోభారాణి, ఏ2 హేమలత అలియాస్ స్వప్న, ఏ3 షేక్ సలీమ్ ఏ4 బండారి హరి హర చేతన్ ఏ5 బండారి పద్మ ఏ6 బలగం సరోజ ఏ7 ముదావత్ శారద ఏ8 ముదావత్ రాజు ఏ9 పఠాన్ ముంతాజ్ ఏ10 జగనాదం అనురాధ ఏ11 యాత మమత

# మూడోసారి బీఆర్ఎస్‌కు అధికారమే లక్ష్యంగా పనిచేశాం

పట్టించడం వ్యవహారాలన్నింటికి ఫోన్ ట్యాపింగ్ మూలమని రాధా కృష్ణరావు ఒప్పుకున్నారు. దీంతో 2022లో జరిగిన ఎమ్మెల్యే కొనుగోలు కేసును అడ్డం పెట్టుకుని ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్ నుంచి బయటపడేసేందుకు కేసీఆర్ ప్రయత్నించారని రాధాకృష్ణరావు తెలిపారు. తాజాగా ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

### బీఆర్ఎస్ నేతల సూచనలతో సెటిల్మెంట్లు

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు పక్కా ప్రణాళిక వేశామని ఇంటెలిజెన్స్ మాజీ ఏఎస్పీ భుజంగరావు వాంగ్మూలం ఇచ్చారు. బీఆర్ఎస్ నేతల సూచనలతో సెటిల్మెంట్లు చేశామని ఒప్పుకున్నారు. ఎన్నికల సమయంలో రెండు ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి భారీగా డబ్బును టాస్క్ ఫోర్స్ వాహనాల్లో తరలించామన్నారు. రియాల్టర్ సంధ్యా శ్రీధర్ రావు రూ.13 కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనుగోలు చేసేలా చేశామన్నారు. ఎవరైనా తమ మాట వినకపోతే కేసులతో ఇబ్బంది పెడతామని హెచ్చరించామని భుజంగరావు స్టేట్మెంట్ లో పేర్కొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారి ఫోన్లను ట్యాప్ చేశామన్నారు. ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాల నేతలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశామని ఒప్పుకున్నారు. అలాగే వీరి వాహనాలను ట్రాక్ చేశామన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు, ఉపఎన్నికల సమయంలో బీజేపీ, కాంగ్రెస్ మద్దతుదారుల ఫోన్లు ట్యాపింగ్ చేశామన్నారు. ఈ వ్యవహారం అంతా మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు, ఎస్వోటీ, టాస్క్ ఫోర్స్ సాయంతోనే చేశామని భుజంగరావు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు.

### పేపర్ల లీకేజీ వ్యవహారంలో

దీంతో పాటు తెలంగాణలో సంచలనమైన టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీపై అప్పటి మంత్రి కేటీఆర్ ను విమర్శించిన వారి ఫోన్లను ట్యాప్ చేశామని ఇంటెలిజెన్స్ మాజీ ఏఎస్పీ భుజంగరావు తెలిపారు. కామారెడ్డి అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి, రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డిపై పై నిఘా పెట్టామని పేర్కొన్నారు.

### రాధా కృష్ణరావు వాంగ్మూలం

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు ముమ్మరం చేశారు అధికారులు. హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకృష్ణ రావు రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు అంగీకరించినట్లు తెలిసింది. అలాగే ఎవరి ఫోన్ల ట్యాప్ చేశారో ఆ జాబితా బయటకు వచ్చింది. హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ పోలీస్ రాధా కృష్ణరావు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పలువురు రాజకీయ నేతలను లక్ష్యంగా చేసుకుని విస్తృతంగా ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన రాధా కృష్ణరావు తన వాంగ్మూలంలో కీలక అంశాలు పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్

ఫోన్ ట్యాపింగ్ చేస్తూ నిఘా పెట్టిన వారిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు (కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేతో విభేదాలు ఉండడంతో), స్టేషన్ ఘన్ పూర్ అప్పటి ఎమ్మెల్యే రాజయ్య(కడియం శ్రీహరితో విభేదాలు), తాండూరు ఎమ్మెల్యేపై అసంతృప్తితో ఉన్న పట్నం మహేందర్ రెడ్డి దంపతులపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎన్టీవీ నరేంద్ర చౌదరి, ఏబీఎన్ రాధాకృష్ణ, నాగార్జునసాగర్‌కు చెందిన జానా రెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి సహా పలువురు ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులపై నిఘా పెట్టారు. గద్వాల సరిత తిరుపతయ్య, కోరుట్ల జువ్వాడి నర్సింగరావు, అచ్చంపేటకు చెందిన వంశీ కృష్ణ వ్యవహారాలపై నిఘా పెట్టి వీరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించారు.

# కనికరం లేని కొడుకులకు, కోడళ్ళకు కౌన్సిలింగ్

**జగిత్యాల :** కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు ,కోడళ్లకుతెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు ఆ కొడుకులు,కొడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో 3 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన తక్లూరి కమలమ్మ ను ఆమె పెద్ద కుమారుడు ,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన జగిత్యాలలో అద్దెకు ఉంటున్న తల్లిదండ్రులు జనుగాల హన్మాండ్లు,సత్తమ్మను జగిత్యాల లోనే వివిధ వృత్తులు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు వేధింపులకు గురిచేస్తున్నారని , సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్,ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వి.ప్రకాశ్ రావు,పట్టణ ఆద్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీశ్ రాజ్ ,ఎం.డి.యాకూబ్ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు కౌన్సెలింగ్ ఇవ్వడం తో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం రాసిచ్చారని జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.ఈ కౌన్సి లింగ్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎం.డి.యాకుబ్, ఎం.డి.ఇక్బాల్,పట్టణ అధ్యక్షుడు సతీశ్ రాజ్,సింగం గంగాధర్, విజయలక్ష్మి,కొడుకులు,కోడళ్లు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా

# పట్టించుకోరా.?

ఏర్పాట్లు చేయాలని కోరారు. ఏపీకి చెందిన వందలాది మంది యువకులు ఉద్యోగాల కోసం కాంబోడియా వెళ్లి అక్కడ చిక్కుకుపోయారని, ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### చీమకుట్టినట్లుగా కూడా లేదు

ఉద్యోగాల పేరుతో నకిలీ ఏజెన్సీలు యువతను మోసం చేశాయని, వందల మంది యువతను అక్రమ రవాణా చేశారని వాపోయారు. ఎన్ఐఏ విచారణలో అసలు విషయం బయటపడిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని ధ్వజమెత్తారు. కంబోడియాలో చిక్కుకున్న యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను చంద్రబాబు కోరారు.

### ఉద్యోగాల పేరుతో ఎర

విదేశాల్లో ఉద్యోగాల ఆశ చూపి ఏపీ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్ దేశాలకు పెద్ద ఎత్తున మానవ అక్రమ రవాణ జరుగుతోంది. నిరుద్యోగుల నుంచి రూ.లక్షన్నర వరకూ వసూలు చేసి వీరిని కంబోడియాకు అక్రమ రవాణా చేస్తున్నారు. అక్కడి ఏజెంట్‌కు రూ.80 వేలు, మిగిలినది హ్యూమన్ ట్రాఫికింగ్ మాఫియా తీసుకుంటోంది. అక్కడ డేటా ఎంట్రీ ఉద్యోగాలు అని చెప్పి ఆన్ లైన్ స్కాంలు చేయాలని వీరికి ట్రైనింగ్ ఇస్తున్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే ఏకంగా 150 మందికి పైగా తరలించారనే ప్రచారం జరుగుతోంది. వివిధ దేశాలకు చెందిన దాదాపు 5 వేల మంది యువత వీరి చేతిలో చిక్కుకున్నట్లు విశాఖ సీపీ రవిశంకర్ అయ్యన్నార్ ఇటీవల తెలిపారు. ఇక్కడ నుంచి తరలించిన వారితో ఫెడెక్స్, టాస్క్ గేమ్ పేరిట సైబర్ నేరాలు చేయిస్తున్నారు.

### స్కాం చేస్తే 600 డాలర్లు

కంబోడియాకు వెళ్లిన వారు అక్కడి ఒత్తిళ్లకు లొంగిపోయి స్కాములు చేస్తే 600 డాలర్లు ముట్టచెబుతున్నారు. మాటవినని వారిని చిత్రహింసలు పెడుతున్నారు. ఏపీలో శ్రీకాకుళం, విశాఖ, అనకాపల్లి, రాజమండ్రి, అమలాపురం, తుని, పలాస, కలకత్తా నుంచి నిరుద్యోగ యువత వీరి ఉచ్చులో చిక్కుకున్నారు. కంబోడియా మాఫియా నుంచి తప్పించుకుని వచ్చిన వ్యక్తి ఫిర్యాదుతో దీనిపై విశాఖ సీపీ రవిశంకర్ అయ్యనార్ దర్యాప్తు చేపట్టారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్ బాగోతాన్ని గుర్తించి, మానవ అక్రమ రవాణా కోణాన్ని వెలికి తీశారు. ఆ వెంటనే భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపి కంబోడియా కేటుగాళ్ల చేతుల్లో చిక్కుకున్న బాధితులకు విముక్తి కల్పించారు. సీపీ రవిశంకర్ అయ్యనార్ ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు కంబోడియా బాధితులు విశాఖ చేరుకున్నారు.

## వైద్య, ఆరోగ్య శాఖ అధికారిపై

# తప్పుడు కేసు నమోదు

**- శ్రీధర్ కేసు లో పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ కు వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగుల విజ్ఞప్తి**

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి పుప్పాల శ్రీధర్ పై పోలీసులు తప్పుడు కేసు పెట్టారని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషాను కలిసి 104 వాహన ఉద్యోగి మృతిపై విచారణ జరిపించి డిఎంహెచ్వో కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ 104 ఉద్యోగి గుండె పోటుతో మరణిస్తే దాన్ని కొందరు వక్రీకరించి వైద్యాధికారి మందలించడంతో మృతి చెందడాని నిరాధార, తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టడం సమంజసం కాదన్నారు.ఈ విషయంలో పూర్తిగా విచారణ జరిపించి పుప్పాల శ్రీధర్ కు న్యాయం చేయాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.శ్రీధర్ సలహాలు, సూచనల మేరకు జిల్లాలోని ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలందిస్తూ రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాకు పేరు వచ్చిందని పేర్కొంటూ ఉద్యోగి మృతికి వైద్యాధికారికి ఎలాంటి సంబంధం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

## ప్రతి రైతు మట్టి నమూనా

# పరీక్షలు నిర్వహించుకోవాలి

**- కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పిల్లి కిరణ్**

**కమాన్ పూర్** ప్రతి రైతు మట్టి నమూనా పరీక్షలు నిర్వహించుకోవాలని రామగిరి ఖిలా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పిల్లి కిరణ్ అన్నారు. మంగళవారం డాక్టర్ కిరణ్ పిల్లి భూసార పరీక్ష ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత గురించి కమాన్ పూర్ మండలం నాగారం గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనాసేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ, ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి అని,తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అదిక మరియు సుస్థిరదిగుబడులు పొందవచ్చని. భూసార పరీక్షలు చేయడంద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోనిచౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చని, రైతులు తమపొలంలోని మట్టిని సేకరించి కృషి విజ్ఞాన కేంద్రం -రామగిరిఖిల్లా కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భూ ఆరోగ్య పత్రాలు అందజేస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మట్టి నమూనా ఎలా సేకరించాలి మరియు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి రైతులకు వివరించారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి8001804016 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చునిఅన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఏవియేషన్ విద్యను

# ప్రవేశపెట్టిన చెన్నైస్ అమిర్త

**హైదరాబాద్** ఈ విద్యా సంవత్సరం నుండి "చెన్నైస్ అమిర్త " కళాశాలలో ఇంటర్నేషనల్ ఏవియేషన్ సర్టిఫికెట్, డిప్లమా, డిగ్రీ కోర్సులను భోధించనునట్లు ఆ సంస్థ చైర్మన్ ఆర్. భూమి నాథన్ ప్రకటించారు. ఇందు కోసం మలేషియా కు చెందిన ప్రముఖ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఏవియేషన్ మేనేజమెంట్ తో ఇటీవల ఒప్పంద చేసుకున్నట్లు తెలిపారు. గ్రీన్ పార్క్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఒప్పంద వివరాలను వెల్లడించారు. గత 14 ఏళ్ల గా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన హోటల్ మేనేజ్మెంట్, హాస్పిటాలిటీ కోర్సులను బోధిస్తున్నామన్నారు. వేగంగా సాంకేతిక మారుతున్న నేపథ్యంలో తమ విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో వైమానిక విద్యను ప్రవేశ పెట్టామన్నారు. ఇందుకోసం ఏవియేషన్ విద్యను అందించే సంస్థతో ఒప్పందం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# ఘనంగా ఋతు క్రమ, పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమం

**సి. బెలగల్** సి. బెలగల్ మండలం , మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఋతు క్రమ,పరిశుభ్రత దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ శకుంతల, ఈఓఆర్డి సందీప్ మహిళకు ఋతుక్రమ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహన కల్పించారు. ఋతు క్రమం సమయంలో ప్రతి రోజూ స్నానం చేయడం ,శానిటరీ ప్యాడ్స్ వాడటం, ప్యాడ్స్ మార్చుకునే ముందు ,మార్చుకున్న తరువాత చేతులని శుభ్రం చేసుకోవడం,తడిచిన లోదుస్తులని మార్చి ఉతికి ఎండలో అరవేయడం,పోషకాహారం వంటి జాగ్రత్తలు తెలియజేశారు. పోలకల్ గ్రామంలో సచివాలయం సిబ్బందితో మహిళలు కలిసి ర్యాలీ నిర్వహించి మహిళలు తీసుకోవాలి వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు.ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ శకుంతల, ఈఓఆర్డి సందీప్, పంచాయతి కార్యదర్శులు సునీల్ రాణీ, ఏపీఎం వెంకట స్వామి,సి.బెలగల్ గ్రామ సర్పంచ్ పాండు రంగన్న,సచివాలయం సిబ్బంది, ఆశ కార్యా కర్తలు,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# గుణశేఖర్ కొత్త సినిమా యుఫోరియా !




గత సంవత్సరం 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమా తీసిన గుణశేఖర్ ఆ తరువాత మళ్ళీ ఇప్పుడు ఇంకొక సినిమా అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా పేరు 'యుఫోరియా' అని పెట్టారు, చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుంది అని కూడా ప్రకటించారు. అయితే ఈ సినిమా గురించిన ఇంకెటువంటి వివరాలు చెప్పలేదు. దర్శకుడు గుణశేఖర్ అంటే మామూలుగా వైవిధ్యమైన సినిమాలు తీస్తారు అని ప్రతీతి. 2015లో 'రుద్రమదేవి' అనే ఒక చారిత్రాత్మక సినిమా తీసిన గుణశేఖర్ చాలా కాలంపాటు ఎటువంటి సినిమాలు చెయ్యలేదు. సుమారు ఎనిమిదేళ్ల తరువాత 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమాతో గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సమంత ఇందులో ప్రధాన పాత్ర అయిన శకుంతలగా కనిపించగా, దేవ్ మోహన్ అనే మలయాళం నటుడు దుష్యంతుడుగా వేశారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించారు, ఈ సినిమా ఫ్లాప్ తో చాలా నష్టపోయారు అని కూడా అంటారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలైంది. ఎంతటి పరాజయం అంటే, ఉదయం ఆట పడ్డాక, చాలా చోట్ల సాయంత్రానికి ఈ సినిమా చాలా సినిమా హాల్స్ లో తీసేసారు. అంతటి ఘోరంగా విఫలం అయింది ఈ సినిమా. ఇప్పుడు మళ్ళీ గుణశేఖర్ తన గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నీలిమ గుణ నిర్మాతగా ఈ 'యూఫోరియా' అనే సినిమా ప్రకటించారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి అని ఆ ప్రకటనలో చెప్పారు. సినిమాలో నటించబోయే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# బచ్చలమల్లిగా అల్లరి నరేశ్



'ఆ ఒక్కటీ అడక్కు' తర్వాత హీరో అల్లరి నరేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టారు. అల్లరి నరేష్ అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో.. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో ఈ ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ ÷ట్ సీక్వెన్స్ అన్నట్లుగా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. 'బచ్చల మల్లి' సినిమా ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అనేది అర్థమవుతోంది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. 'సీతా రామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా.. 'మానాడు, రంగం, మట్టి కుస్తి' చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. ప్రస్తుతం ఈ సినిమా ఆర్‌ఎఫ్‌సిలో వేసిన సెట్‌లో హీరో ఎమోషనల్ జర్నీ 1990 బ్యాక్ డ్రాప్ తాలుకూ సన్నివేశాలను చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నట్లుగా మేకర్స్ తెలియజేశారు.



# చిరంజీవికి అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా



దేశంలో రెండు అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌ను అందకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో చిరు చేరారు. దీంతో ఆయనకు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ వంటి స్టార్‌లకు గో÷-డలెన వీసాలను ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ.200 కోట్లతో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు టాక్. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌లను తీసుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషాచావ్లా, మీనాక్షి చౌదరి కూడా ఉన్నట్లు టాక్. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న నటుడు ఫహద్ ఫాసిల్

మాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న హీరోల్లో ఒకరు మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్. ఇటీవలే ఆవేశం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న పుష్ప ది రూల్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొత్తమంగళంలోని పీస్ వ్యాలీ పాఠశాల ప్రారంభోత్సవానికి ఫహద్ ఫాసిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావాసం కల్పించేందుకు తన సహకారం అందించాడు. ఈ సందర్భంగా తన మెంటల్ హెల్త్ గురించి ఫహద్ ఫాసిల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తనకు 41 ఏండ్ల వయసులో ఏడీహెచ్‌డీ అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ ఉన్నట్టు నిర్ధారణ అయిందని చెప్పాడు. ఇది మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ సమస్య కారణంగా ఎక్కువగా శ్రద్ధ పెట్టలేకపోవడం, కొన్ని సందర్భాల్లో అతిగా ప్రవర్తించడం, తొందరంగా ఆవేశ పడటం లాంటివి తనలో గమనించానని చెప్పాడు. ' ఫహద్ ఫాసిల్ పాఠశాల ఆవరణలో నుంచి వెళుతున్నప్పుడు జబ్బును నయం చేయడం సులభమా అని ఆయనను అడిగాం. ఇది బాల్యంలో నిర్ధారణ అయితే అది సాధ్యమేనన్నారు. 41 ఏళ్ళ వయసులో నిర్ధారణ అయితే అది నయం అవుతుందా అని అడిగితే అప్పుడే తనకు వ్యాధి ఉన్నట్లు వైద్యపరంగా నిర్ధారణ అయిందని చెప్పాడని' స్థానిక మీడియా ఓ కథనంలో రాసుకొచ్చింది. అజాగ్రత్త, హైపర్ యాక్టివిటీ, హైపర్ ఫోకస్, ఇంపల్సివిటీ (ఆకస్మిక నిర్ణయాలు తీసుకోవడం) లక్షణాలు ఏడీహెచ్‌డీ సమస్య ఉన్న వారిలో ప్రధానంగా కనిపిస్తాయి. ఈ పరిస్థితి ఉన్నవారు ఎక్కువగా భిన్నమైన రీతిలో ఆలోచిస్తుంటారు. తమకు ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు గతంలో కూడా చాలా మంది నటీనటులు చెప్పారు. ంఆఊఆ రుగ్మత అనేది సాధారణంగా పిల్లలలో గుర్తించబడిన మానసిక రుగ్మతలలో ఒకటి. ఓ వ్యక్తి ఏడీహెచ్‌డీ ఎలా వస్తుందని చెప్పేందుకు నిర్థిష్ట కారణాలేమి లేవు. ఈ రుగ్మతను దూరం చేసేందుకు థెరపీ, మందులు, మానసిక వైద్య నిపుణులను సంప్రదిండటం చేయాల్సి ఉంటుంది.



# కృతిశెట్టితో కలసి.. మనమే అంటున్న శర్వానంద్

టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ÷ారజీసలిజీ35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బి÷-గగెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన చినీసటె క్షొ ఓజీనిజీప।÷ా వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు ÷ారజీసలిజీ 36, ÷ారజీసలిజీ 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. ÷ారజీసలిజీ 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుందని చెప్పారు.



# కల్తీ వంటనూనెలు రోగాలకు రహదారులు

- బాగా వేడిచేసిన నూనెను మళ్ళీ మళ్ళీ వేడిచేసి వాడితే ఆరోగ్యానికి ప్రమాదకరం
- శరీరంలో ఫ్రీ రాడికల్స్ పెరిగి చాలా హానికరం
- చిన్న హెూటళ్ల వ్యాపారస్తులపై జీహెచ్ఎంసీ పర్యవేక్షణ శూన్యం
- తూతూ మంత్రంగా ఫుడ్ అన్ సేఫ్టీ తనికీలు
- వాడగా మిగిలిన వంటనూనెతో బయో డీజిల్ తయారీ
- విచ్చల విడిగా మరిగిన నూనెను మళ్ళీ మళ్ళీ వాడడం
- తనిఖీలను మరింత పటిష్టవంతంగా నిర్వహించి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజల జీవన గమనంలో రోజురోజుకు పెరుగుచున్న వత్తిడితో మారుచున్న ఆహారపు అలవాట్ల వల్ల అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకుని ఆస్పత్రుల పాలవుచున్నారు. దీంతో అధిక శాతం ప్రజలు హెూటల్స్ తో పాటు రోడ్ సైడ్ ఫుడ్ కు అలవాటు పడి ఆస్పత్రులకు కాసులు కురిపిస్తున్నారు. కంటికి ఇంపుగా నోటికి రుచిగా మారేందుకు పలు టిఫిన్ సెంటర్లు, భిర్యాని పాయింట్స్, కర్రీ పాయింట్స్ నిర్వాహకులు తిను బండారాలను తయారు చేసే సమయంలో అత్యంత ప్రమాధకర రసాయనాలను వాడుచున్నారని సమాచారం. ముఖ్యంగా వీటిలో కల్తీ వంటనూనెలు ప్రధాన పాత్ర పోసిస్తుంది. రకరకాల బ్రాండ్లలో విరివిగా లభ్యమవుచున్న కల్తీనూనెలను ఒకసారి వాడి మిగిలిన వంటనూనెను మళ్ళీ మళ్ళీ వినియోగించడం వల్ల ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సాధారణంగా మోతాదుకు మించి మరిగిన నూనెలో టోటల్ పోలార్ కౌంట్ (టీపీసీ) 25 శాతానికి మించి శరీరానికి హానికరంగా మారుతుంది. అలాంటి నూనెతో ఆహార పదార్థాలు వండితే శరీరంలో అధికంగా ఫ్రీ రాడికల్స్ పెరిగిపోతాయి. నూనె రంగు మారిపోతుంది. అడుగున నల్లటి పదార్థం తయారవుతుంది. ఆమ్లం అధికమవుతుంది. కొన్ని నూనెలలో నిలువ ద్వారా విష పదార్థాలు కూడా ఏర్పడతాయి. అందుకే ఒకసారి వాడిన నూనెను మళ్లీ వాడవద్దనే అని జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగం హెచ్చరికలను వ్యాపారులు ఖాతర్ చేయడం లేదు. ముఖ్యంగా పలు హెూటళ్లలో ఆహార నాణ్యత తనిఖీల్లో వంటనూనెను పదే పదే మరిగిస్తున్నట్టు వెల్లడైంది. దీంతో బల్దియా సిబ్బందిచే చిరు వ్యాపారులందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహించినను ఫలితం మాత్రం శూన్యం. ఇక భారత ఆహార భద్రత,ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఆధ్వర్యంలో అతిగా మరిగించిన నూనెతో ఇంధనం తయారు చేసే చర్యలకు ఉపక్రమించింది. రూకో (రీపర్పస్ యూజ్డ్ కుకింగ్ అయిల్) దీనిలో భాగంగా వృథా నూనెను సేకరించి బయో డీజిల్ కేంద్రాలకు తరలించి బయో డీజిల్గా మార్చుతున్నది. ప్రజల ఆరోగ్యంపై జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుచున్నను కల్తీ నూనె నిరోధానికి అడ్డుకట్ట వేయలేక పోతున్నారు. ఒకసారి వాడిన నూనెను మరోసారి వాడకుండా ఉండేందుకే వాడిన నూనెతో బయో డిజిల్ తయారు చేయడానికి వ్యర్థనూనె సేకరణపై చిరు వ్యాపారులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ లక్ష్యాన్ని మాత్రం చేరుకోలేకపోతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా హెూటళ్లు, వ్యాపారస్తుల వద్ద ఉత్పత్తి అయ్యే వృథా నూనెను ఏజెన్సీల ద్వార సేకరించిన నూనెను ఆంధ్రప్రదేశ్లోని బయో డీజిల్ కేంద్రాలకు తరలిస్తున్నారు. అలాగే బాగా వేడి చేసిన నూనెను మళ్ళీ మళ్ళీ వాడడం వల్ల ఉత్పన్నమయ్యే అనారోగ్య సమస్యలపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## టీపీసీ 25శాతానికి మించితే హానికరమే

ప్రజల ఆహారపు అలవాట్లు వేగంగా మారుతున్నాయి. దీంతో నూనెలను అధికంగా వాడే వంటకాలకు ప్రాధాన్యత ఇస్తు న్నారు. వేయించిన పదార్థాల కోసం హెూటళ్లను ఆశ్రయించే వారి సంఖ్య భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలోనే 'ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్' మొబైల్ వ్యాన్ను అందుబాటులోకి తీసుకువచ్చి రోజుకో సర్కిల్ చొప్పున ఆహార నాణ్యత పరీక్షలు జరుపుతు నిబంధనలు ఉల్లంఘిన వారిపై అక్కడికక్కడే చర్యలు చేపడు తున్నను సరైన ఫలితాలు రావడం లేదు. సంబంధిత అధికారు ల తనిఖీల్లో ప్రధానంగా బాగా వేడి చేసిన నూనెలో టోటల్ పోలార్ కౌంట్ (టీపీసీ) 25 శాతానికి మించిపోవ డంతో హానికరంగా మారుతుందని ఆందోళన వ్యక్తమవుతుంది.

## అప్రమత్తతోనే ఆరోగ్యం

వాడిన వంట నూనెతో తిరిగి ఆహారాన్ని వండటం వల్ల శరీరంలోని ఫ్రీ రాడికల్స్ పెరుగుతాయని, ఇది కడుపులో మంటను కలిగిస్తుందని అధికారులు పేర్కొన్నారు. నూనె రంగు మారిపోవడమే కాక అడుగున నల్లటి పదార్థం తయారవుతుంది. దీంతో స్థూలకాయం, గుండె జబ్బులు, మధుమేహంతో సహా చాలా వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయన్నారు. క్యాన్సర్, అధిక బరువు, గుండె జబ్బులు, చెడు కొవ్వు పదార్థాలు ఎక్కువగా పేరుకు పోయి ఆమ్లాలు అధికమవుతాయి. తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎట్టి పరిస్థితుల్లోను ఒకసారి వాడిన నూనెను మళ్లీ వాడవద్దని అలాంటి నూనెతో చేసిన పదార్థాలకు దూరంగా ఉండాలని సంబంధిత అధికారులు హెచ్చరిస్తున్నారు.

# కలెక్టర్ స్పందించాలి

## - కంటెస్టెడ్ అభ్యర్థి సుస్మిత



**ఆత్మకూరు (ప్రశ్న న్యూస్)** రిటర్నింగ్ అధికారి ఉద్దేశ పూర్వకంగా తన సమస్యను పక్కదారి పట్టించడానికి తప్పుడు పత్రికా ప్రకటనలు ఇస్తూ మరో పక్క ఏం ఆర్ ఓ స్థాయి అధికారులతో తన ను రాజీకి రమ్మని ఒత్తిడి చేస్తున్న నేపథ్యం లో తాను పంపించిన లీగల్ నోటీసు విషయం లో ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు కలుగ చేసుకుని తనకు న్యాయం చేయాల్సిందిగా అభ్యర్థి మేడిగ సుష్మిత కోరారు. రిటర్నింగ్ అధికారి తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి తనతో ఒకలా, మీడియాలో మరోలా సమాధానాలు ఇస్తూ తనకింది అధికారులతో పొంతనలేని సమాధానాలు ఇప్పిస్తూ అటు ఉన్నతాధికారులను, తననూ తప్పు దోవ పట్టించి, ప్రజా స్వామ్య ప్రక్రియను అవమాన పరుస్తున్నారని సుష్మిత ఆరోపించారు. మంగళవారం రోజు అభ్యర్థుల సమావేశం ఉందని సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో తనకు సమాచారం ఇచ్చారని కానీ ఇతర అభ్యర్థులకు మధ్యాహ్నం మూడు గంటలకే సమాచారం ఇవ్వడం జరిగిందని తన పట్ల ఆర్వో పూర్తిగా వివక్ష చూపడం బాధగా ఉందన్నారు. అధికారులు తప్పు చేసి తప్పించుకోవడానికి ప్రయత్నించడం విడ్డూరంగా ఉందన్నారు. శ్రీశైలం ఎమ్మార్వో ఇష్టారాజ్యంగా మాట్లాడడం ఏమిటని మండిపడ్డారు. ఈ విష యం లో వెంటనే జిల్లా, రాష్ట్ర స్థాయి ఎన్నికల సంఘం ఉన్నతస్థాయి అధికారులు తనకు న్యాయం చేసి, తన అభ్యర్థిత్వాన్ని కించ పరిచిన సంబధిత ఆర్వో, శ్రీశైలం ఎమ్మార్వో అందుకు సహకరిస్తూ తొత్తులుగా మారిన స్థాయి సిబ్బంది పై వెంటనే చర్యలు తీసుకొని పక్షం లో తాను ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం అవుతానని హెచ్చరించారు.ఇప్పటికే తనకు జరిగిన అన్యాయం పై తాను చేస్తున్న పోరాటం లో పలు ప్రజా సంఘాలు, దళిత , గిరిజన సంఘాలు, పాత్రికేయులు ప్రకటిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో వారందరి సహకారం తో తనకు అన్యాయం చెయ్యాలని చూస్తున్న ఆర్వో కు, అందుకు వంత పాడుతున్న అధికారుల ను శిక్షించే వరకు తన పోరాటాన్ని కొ నసాగిస్తానని పత్రికా ముఖంగా హెచ్చరించారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీం షాక్

## - బెయిల్ పొడిగింపు అభ్యర్ధన తిరస్కరణ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. తనకు మరో వారం రోజులపాటు మధ్యంతర బెయిల్ గడువు పొడిగించాలని కేజ్రీవాల్ పెట్టుకొన్నఅత్యవసర పిటిషన్‌ను సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం.. కేజ్రీవాల్ పిటిషన్‌ను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పిటిషన్‌పై తదుపరి ఆదేశాల కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు పంపుతున్నట్లు వెకేషన్ బెంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో మని లాండరింగ్ వ్యవహారంలో సీఎం కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మే 21వ తేదీన ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన తీహార్ జైలుకు తరలించింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ తరఫున ప్రచారం నిర్వహించు కోవాలంటూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో మే 10వ తేదీ కేజ్రీవాల్‌కు కండిషన్లతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆ క్రమంలో జూన్ 2వ తేదీన మళ్లీ లొంగిపోవాలని కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే తనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని.. దీంతో తనకు మరో వారం రోజుల బెయిల్ పొడిగించాలంటూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ పై విధంగా స్పందించింది.

## బిర్యాని తిని ఆసుపత్రి పాలు

# పెళ్లి రోజు చావుకొచ్చింది

- మండీ బిర్యానీ తిని ఎనిమిది మంది కుటుంబసభ్యుల అస్వస్థత
- బిర్యానీ బిల్లు వెయ్యి అయితే హాస్పిటల్ బిల్లు లక్ష
- కల్తీ ఆహార తయారీ హెూటలను సీజ్ చేయాలని ప్రజల విన్నపం



**షాద్ నగర్ (ప్రశ్న న్యూస్)** వండుకోవడానికి టైమ్ లేదనో రుచికరమైన ఫుడ్ దొరుకుతుందనో బయట రెస్టారెంట్లు, హెూటళ్లలో ఆహారం తిన్నారో ఇక అంతే సంగతులు అన్నట్టు తయారైంది పరిస్థితి. పరిశుభ్రతలేని కిచెన్‌లు, కల్తీ పదార్థాలు, నాణ్యత లేని ఆహార పదార్థాలు, కాలం చెల్లిన సరుకులతో తయారీ, ఇదీ ఇప్పుడు హెూటల్స్‌లో పరిస్థితి. తాజాగా ఇలాంటి ఘటననే రంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది.పెళ్లిరోజు కదా అని సరదాగా గడిపేందుకు వెళ్లిన ఓ కుటుంబం ఆసుపత్రి పాలైంది.వెయ్యి రూపాయలు పెట్టి భోజనం చేసి, లక్ష రూపాయల ఆసుపత్రి బిల్లు చెల్లించుకోవల్సి వచ్చింది. ఈ ఘటన హైదరాబాద్ మహా నగరం శివారులో జరిగింది.పెళ్లిరోజు జరుపుకునేందుకు కుటుంబసభ్యులతో కలిసి ఓ వ్యక్తి హెూటల్‌కు వెళ్ళాడు గరం గరం బిర్యానీ ఆర్డర్ చేసి తిన్నారు. కొద్ది సేపటికే వాంతులు, విరోచనాలు మొదలయ్యాయి. ఏకంగా కట్నుంబం మొత్తం అవస్థలు పడి ఆసుపత్రిలో చేరారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. షాద్ నగర్ పరిధిలోని అప్పరెడ్డిగూడా గ్రామానికి చెందిన కావలి నరేందర్ తన పెళ్లిరోజు ఉందని మే నెల 22వ తేదీన బుధవారం రోజు రాత్రి తొమ్మిది గంటల సమయంలో షాద్ నగర్ పట్టణంలోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు వెళ్లాడు. తన కుటుంబ సభ్యులతో కలిసి మండి బిర్యానీ తిన్నారు. ఆ తర్వాత ఇంటికి చేరుకున్న క్రమంలో ఒకరి తర్వాత ఒకరికి వాంతులు విరేచనాలు అయ్యాయి. దీంతో కుటుంబసభ్యులంతా శంషాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. అయితే అప్పటికే నరేందర్‌కు రక్తపు వాంతులు విరేచనాలు కావడంతో ఐసీయూలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం నరేందర్‌కు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఆయనతోపాటు ఆయన భార్య మంగమ్మ కుటుంబ సభ్యులు దీక్షిత, తన్విక, అనిరూద్, అభిలాష్, జ్యోష్నా, సాయి, శ్రీకర్ మొత్తం ఎనిమిది మందికి అస్వస్థత కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, పెళ్లి రోజు చావుకొచ్చింది. మండీ బిర్యానీ తిని ఎనిమింది మంది అస్వస్థతకు గురైయ్యారు. హెూటల్లో బిర్యానీకి అయ్యింది వెయ్యి.. కానీ ఆసుపత్రి బిల్లు మాత్రం లక్ష రూపాయిలైంది. ఇప్పటికైన ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి హెూటల్‌లో పరిశుభ్రత పాటించని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

# ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం

- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ ఏసీపీ గిరిరాజ్
- అనుమతులు లేకుండా అదనపు అంతస్థులు
- అక్రమంగా మూడు అంతస్తులు, సహకరిస్తుంది ఎవరు.?
- జోనల్ కమిషనర్ ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమేనా.?





**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం మందు లంచాలతే రాజ్యం నడుస్తుంది. నాచారం డివిజన్లో వి ఎస్ టి కాలనీ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. అవినీతి అక్రమాలకు ఉన్నత అధికారులు సహకరిస్తున్న తీరుపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైరవీకారుల అండదండలతో అక్రమ అంతస్తులు దర్జాగా నిర్మిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో వి ఎస్ టి కాలనీ లో ప్లాట్ నెంబర్ 54 55 లో 200 గజాల స్థలంలో ఐదు అంతస్తుల అక్రమ నిర్మాణం జరుగుతుందని స్థానికులు ఫిర్యాదు చేసిన కొంతకాలంగా అధికారులకు భారీగా మామూళ్లు ముట్టాయని అందుకోసమే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు జోనల్ కమిషనర్ కు జోనల్ సి పి కి, ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమైన విమర్శలు వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది అక్రమ నిర్మాణాలకు కోర్టు నుండి స్టేలు ఇప్పించడం ఇక్కడ పరిపాటిగా మారిందన్నారు. అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరిస్తూ కోర్టు నుండి స్టే తీసుకునే విధంగా టౌన్ ప్లానింగ్ అధికారులే ముందుండి చక్రం తెంపుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. లంచాలు ఇస్తే అవినీతి అక్రమాలకు కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ముందు ఉండడం విడ్డూరంగా మారిందని ఏసీబీ అధికారులకు సైతం కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిపై ఫిర్యాదు చేస్తానని స్థానికుడు పేర్కొన్నారు.







Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588